# విశాల భారతి

తెలుగు దినపత్రిక

18-06-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్    సంపుటి:4  సంచిక: 164




## తెలంగాణ భవిష్యత్ తరగతి గదుల్లోనే..

- ఆరుట్లలో తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ప్రారంభం
- నాణ్యమైన విద్యతోనే సమాజ మార్పు సాధ్యం
- ప్రతి నియోజకవర్గంలో టీపీఎస్ ఏర్పాటు లక్ష్యం
- 24 వేల పాఠశాలల అభివృద్ధికి ఏటా రూ. 27 వేల కోట్లు
- స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలతో ప్రపంచస్థాయి శిక్షణ
- విద్యాభివృద్ధిని చూసి ఓర్వలేని విమర్శలపై సీఎం మండిపాటు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ భవిష్యత్తు అద్దాల మేడల్లో లేదని, తరగతి గదుల్లోనే దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. విద్య మాత్రమే జీవితాలను సమూలంగా మార్చగల శక్తిని కలిగి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగిపోవాలంటే ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 27 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో విద్యాభ్యాసం చేస్తున్నారని, వారి బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రుల్లో బలంగా కలగాలని, ఆ అపోహలను తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని వెల్లడించారు. విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుట్లలో ప్రారంభించిన టీపీఎస్ స్ఫూర్తి రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

మిగతా 2లో..

# రాజధాని చుట్టూ రాజకీయం..!

## లోక్‌సభ స్థానాలు 17 నుండి 26కు పెరుగుతాయి

- కొత్త స్థానాలన్నీ హైదరాబాద్ పరిసరాల్లోనే
- పట్టణ సమస్యలే ప్రధాన ఎన్నికల అంశాలు
- అర్బన్ ఓటర్ల మద్దతుతో ముందంజలో ఉన్నాం
- హైదరాబాద్ సీటు విభజనతో పట్టు నిలుపుకోవాలి
- గ్రేటర్ ఓటర్లను ఆకట్టుకునేందుకు రాజకీయ వ్యూహాలు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో రాబోయే డీలిమిటేషన్ ప్రక్రియపై ఆర్థిక సలహా మండలి రూపొందించిన ఫార్ములా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. కేంద్ర ప్రభుత్వం దీనిని ఆమోదిస్తే రాష్ట్రంలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 26కు పెరుగుతుంది. కొత్తగా రానున్న 9 స్థానాలు ప్రధానంగా హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాలకు పరిమితం కానున్నాయి. రీజినల్ రింగ్ రోడ్ పరిధిలోని అత్యంత రద్దీ, కీలక ప్రాంతాల్లోనే 16 ఎంపీ సీట్లు కేంద్రీకృతమవుతాయి. ఏ పార్టీ ఈ అర్బన్ ప్రాంతాల్లో పట్టు సాధిస్తే, ఆ పార్టీకి కేంద్ర రాజకీయాల్లో అధిక ప్రాధాన్యం దక్కుతుంది. గ్రామీణ ఓట్లపై ఆధారపడిన పాత రాజకీయ శైలికి స్వస్తి పలికి, పట్టణ సమస్యలైన ట్రాఫిక్, కాలుష్యం, రియల్ ఎస్టేట్, నిరుద్యోగం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అనివార్యత పార్టీలకు ఏర్పడింది. పల్లె నుంచి మెట్రోకు రాజకీయ కేంద్రం షిఫ్ట్ కావడంతో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న 5 నియోజకవర్గాలు డీలిమిటేషన్ తర్వాత 14 స్థానాలుగా మారుతాయి. వీటితో పాటు భువనగిరి, చేవెళ్ల పరిధిలోని భాగాలను కలిపితే మొత్తం 16 స్థానాలు కీలకం కానున్నాయి. పార్టీల

మిగతా 2లో..

## అంతా చల్లబడినట్లేనా?

- అనారోగ్యంతో ఉన్న బాలుడు నిరంజన్‌ను పవన్ కలిశారు
- తన సినిమా ఈవెంట్‌కు అతిథిగా పిలుస్తానని హామీ ఇచ్చారు
- ప్రజా సేవయే నిజమైన రాజకీయమని చాటారు
- తెలంగాణలో పవన్‌కు ఘన స్వాగతం లభించింది
- ప్రత్యర్థులు సైతం గౌరవం చూపారు
- మానవీయ రాజకీయాలకు శ్రీకారం చుట్టారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయ రణరంగం ఎప్పుడూ ఒక అగ్నిపర్వతంలాగే కనిపిస్తూ ఉంటుంది. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలడం, ఆరోపణలు ప్రత్యారోపణలతో వాతావరణం నిత్యం వేడెక్కడం ఇక్కడ సర్వసాధారణం. అయితే కాలచక్రం తిరుగుతున్న వేళ వాతావరణం మారినట్లుగా, తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో కూడా అనూహ్యమైన మార్పులు కనిపిస్తున్నాయి. అప్పుడెప్పుడో రెండు వారాల క్రితం హైదరాబాద్ వేదికగా జనసేనాని పవన్ కల్యాణ్ నిర్వహించిన ప్రెస్‌మీట్ రాజకీయ వర్గాల్లో పెద్ద దుమారమే రేపింది. ఆ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో తీవ్రస్థాయిలో చర్చలు జరిగాయి. కానీ కాలం గడుస్తున్న కొద్దీ ఆ వేడి తగ్గిపోయి, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాయి.

మిగతా 3లో..



## తెలంగాణలో సంక్షేమం లేదు

- జూన్ 25-జూలై 25 వరకు బూత్ స్థాయి బలోపేతం
- ప్రస్తుత పాలనను 'దండుపాళ్యం ముఠా'తో పోలిక
- రైతులకు యూరియా కూడా ఇవ్వలేని అసమర్థ పాలన
- ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితే భారీ విజయం ఖాయం
- కాళేశ్వరం, విద్యా రంగ విజయాల ప్రచారం
- నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీని గెలిపించాలి

02





## గుడిసె లేని తెలంగాణ నిర్మిస్తాం

- పేదలందరికీ సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులైన గుడిసెవాసులకే మొదటి అవకాశం
- పారదర్శకంగా అర్హుల గుర్తింపు కోసం ప్రత్యేక సర్వే
- ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇళ్ల మంజూరు

02

## రేవంత్ వల్లే ఏపీ నేతల పెత్తనం

### రేవంత్ రెడ్డి వైఫల్యంతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం



- ఏపీ నేతల జోక్యంపై కవిత తీవ్ర ఆగ్రహం
- బొగ్గు బావుల కేటాయింపు, మైనింగ్ రక్షణ కోసం డిమాండ్
- నిధులు లేక పాలన అస్తవ్యస్తంగా మారిందని విమర్శ
- విదేశీ నేత పేరు పెట్టడం ఆత్మగౌరవానికి భంగం
- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్ల తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడిందని ఆమె విమర్శించారు. బుధవారం గోదావరిఖని 11 ఇంక్లైన్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కవిత పలు కీలక అంశాలను లేవనెత్తారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి అత్యంత బలహీనంగా వ్యవహరించడం వల్ల ఇతర రాష్ట్రాలకు చెందిన రాజకీయ నాయకులు మన రాష్ట్ర వ్యవహారాల్లో

మిగతా 3లో..

## పింఛన్లలో భారీ కోత



- అర్హులను గుర్తించేందుకు క్షేత్రస్థాయి సమగ్ర విచారణ
- అనర్హులుగా తేలిన 1.28 లక్షల మంది తొలగింపు
- దివ్యాంగులు, వితంతువులకు ప్రాధాన్యతతో 48 వేల మంది చేరిక
- డిజిటల్ డేటాతో రాజకీయ జోక్యం లేని పారదర్శక ప్రక్రియ
- అనర్హుల తొలగింపుతో ప్రభుత్వానికి వందల కోట్ల ఆదా
- ఆదా నిధులతో పింఛన్ మొత్తాన్ని పెంచే యోచన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో అడుగులు వేస్తోంది. సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పింఛన్ల ఏరివేత ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఈ క్షేత్రస్థాయి విచారణ ఇటీవలే ఓ కొలిక్కి వచ్చింది. అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వ సాయం అందాలనే ఉద్దేశంతో అధికారులు అత్యంత పారదర్శకంగా ఈ పరిశీలన పూర్తిచేశారు. అనర్హులను తొలగించడం ద్వారా ఖజానాపై భారం తగ్గించడమే

మిగతా 3లో..



## ఎండలు వానలు

- రాబోయే 4 రోజులు పలు జిల్లాల్లో వడగాలుల ఉధృతి
- పగలు ఎండలు, సాయంత్రం వర్షా లతో వింత వాతావరణం
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షా లు కురిసే అవకాశం
- ఉత్తర తెలంగాణలో ఎండలు, ఇతర చోట్ల వానలు
- వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఎండలు తగ్గని నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం గత కొన్ని రోజులుగా తీవ్ర గందరగోళానికి గురవుతోంది. పగటిపూట భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ మండుటెండలతో ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే, సాయంత్రం వేళల్లో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్ర సరిహద్దులను తాకినప్పటికీ, వడగాలుల తీవ్రత మాత్రం తగ్గడం లేదు.

మిగతా 8లో..

## అవసరమైతే మళ్లీ యుద్ధం



- స్విట్జర్లాండ్‌లో అమెరికా-ఇరాన్ మధ్య కీలక ఒప్పందం సిద్ధమవుతోంది
- ఒప్పందం నుంచి వెనక్కి తగ్గితే యుద్ధం తప్పదని హెచ్చరిక
- షరతుల విషయంలో ఇరు దేశాల మధ్య భిన్న వాదనలు

03

# అవసరమైతే మళ్లీ యుద్ధం

- స్విట్జర్లాండ్‌లో అమెరికా-ఇరాన్ మధ్య కీలక ఒప్పందం సిద్ధమవుతోంది
- ఒప్పందం నుంచి వెనక్కి తగ్గితే యుద్ధం తప్పదని హెచ్చరిక
- షరతుల విషయంలో ఇరు దేశాల మధ్య భిన్న వాదనలు
- తమకు నచ్చితేనే ముందుకు వెళ్తామని ఇరాన్ స్పష్టం
- వెన క్కి తగ్గితే ఇరానే నష్టపోతుందని ట్రంప్ నర్మగర్భ వ్యాఖ్య
- ఒప్పందంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ





**విశాలలభారతి, అంతర్జాతీయం:**

అమెరికా, ఇరాన్ దేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా జరగనున్న చారిత్రాత్మక ఒప్పందం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. మరో రెండు రోజుల్లో ఈ కీలక ఘట్టం ఆవిష్కృతం కావాల్సి ఉండగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. టెహ్రాన్ తన నిర్ణయం నుంచి ఏమాత్రం వెనక్కి తగ్గినా, యుద్ధం అనివార్యమని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచడమే కాకుండా, శాంతి చర్చల భవిష్యత్తుపై అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ట్రంప్ ధోరణిని గమనిస్తుంటే, ఆయన ఈ ఒప్పందాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. ఇరాన్ వైఖరిలో మార్పు వస్తే, పరిణామాలు ఊహించని స్థాయిలో ఉంటాయని ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఒకవైపు అమెరికా అధికారిక వర్గాలు ఇరాన్ తమ షరతులకు పూర్తిగా అంగీకరించిందని చెబుతున్నాయి. దీర్ఘకాలంగా కొనసాగుతున్న అణు వివాదానికి తెరపడే అవకాశం ఉందని వాషింగ్టన్ భావిస్తోంది. అయితే, ఇరాన్ మాత్రం భిన్నమైన వాదనను వినిపిస్తోంది. తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటేనే ముందుకు సాగుతామని ఆ దేశ ప్రతినిధులు తేల్చి చెబుతున్నారు. చర్చల వేదికపై ఏం జరుగుతుందోనని యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ ఒప్పందం ద్వారా ఆర్థిక ఆంక్షల నుంచి ఉపశమనం పొందాలని ఇరాన్ భావిస్తుంటే, అణు కార్యక్రమంపై పూర్తిస్థాయి నియంత్రణ సాధించాలని అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది. రెండు దేశాల మధ్య ఉన్న అగాధం పూడాలంటే పరస్పర విశ్వాసం చాలా అవసరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ ఒప్పందంపై తనదైన శైలిలో స్పందించారు. ఈ ఒప్పందం ఇంకా ఫైనల్ కాలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇది జరిగేలా అద్భుతమైన డీల్ సిద్ధం చేసుకున్నామని నమ్మకం వ్యక్తం చేశారు. దీనిపై ఇరు దేశాల నాయకత్వం సంతృప్తిగా ఉందని ఆయన పేర్కొనడం గమనార్హం. ఒకవేళ ఇరాన్ ఒప్పందం నుంచి వైదొలిగితే ఆ దేశమే భారీ నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. అక్కడ తెలివైన నాయకత్వం ఉందని, వారు అలాంటి పొరపాటు చేయరని భావిస్తున్నానని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యల వెనుక ఉన్న వ్యూహాన్ని అర్థం చేసుకోవడం ఇతర దేశాలకు కష్టతరంగా మారింది. పశ్చిమాసియాలో శాంతి నెలకొనడం అనేది కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా, ఇరాన్ మధ్య ఉన్న వైరం అనేక అంతర్జాతీయ ఆంక్షలకు దారితీసింది. ఇప్పుడు అకస్మాత్తుగా కుదుర్చుకోబోయే ఈ ఒప్పందం దశాబ్దాల కఠిన పరిస్థితులను మారుస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకం. ఇరాన్ తన అణు కార్యక్రమాలను పూర్తిగా విరమించుకుంటుందా లేక కేవలం తాత్కాలిక విరామం ఇస్తుందా అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. చర్చల ద్వారానే పరిష్కారం దొరుకుతుందని ప్రపంచ నాయకులు ఆశిస్తున్నప్పటికీ, ట్రంప్ దూకుడుగా తీసుకునే నిర్ణయాలు ఏ మలుపు తీసుకుంటాయో తెలియక సతమతమవుతున్నారు. స్విట్జర్లాండ్ వేదికగా జరగనున్న చర్చలు ఇరు దేశాలకు అత్యంత కీలకం. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఒడిదుడుకుల్లో ఉంది. అమెరికా విధిస్తున్న ఆంక్షల వల్ల ఆ దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒప్పందం కుదిరితే ఆంక్షలు సడలించే అవకాశం ఉంటుంది, దీనివల్ల ఇరాన్ మళ్ళీ అంతర్జాతీయ వేదికపై బలపడే అవకాశం ఉంది. కానీ, అణు ఆయుధాల విషయంలో ఇరాన్ వెనక్కి తగ్గడానికి సిద్ధంగా ఉందా అనేది చూడాలి. అమెరికా కూడా అంతర్జాతీయంగా తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి ఈ ఒప్పందాన్ని వాడుకుంటోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రెండు దేశాల మధ్య రాజకీయ ప్రయోజనాలే ప్రధానాంశంగా మారుతున్నాయి. ట్రంప్ పదేపదే యుద్ధ హెచ్చరికలు చేయడం వెనుక ఏదో పెద్ద వ్యూహం ఉండవచ్చని భావిస్తున్నారు. ఆయిల్ ధరల నియంత్రణ, పశ్చిమాసియాలో తన పట్టు సాధించడం వంటి లక్ష్యాలు అమెరికాకు ఉన్నాయి. ఇరాన్ కూడా తన ప్రాంతీయ ప్రాబల్యాన్ని తగ్గించుకోవడానికి సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో ఒప్పందం కుదిరినా, అది ఎన్ని రోజులు అమలులో ఉంటుందనేది అనుమానమే. యుద్ధం ఖాయమని చెప్పడం ద్వారా ఇరాన్‌పై ఒత్తిడి పెంచడం ట్రంప్ ఎత్తుగడ కావచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, ఏదైనా చిన్న పొరపాటు జరిగినా పశ్చిమాసియా అగ్నిగుండంగా మారుతుందని గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రపంచదేశాలన్నీ ఇప్పుడు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఒప్పందం రోజు కోసం ప్రపంచ దేశాలు ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నాయి. రష్యా, చైనా వంటి దేశాలు కూడా ఈ ఒప్పందంపై నిశితంగా దృష్టి పెట్టాయి. ఇరాన్ తన పాత మిత్రదేశాలతో ఎలా స్పందిస్తుందో అనేది మరో ముఖ్యమైన అంశం. అమెరికా కేవలం తన ప్రయోజనాల కోసమే ఇరాన్‌ను లొంగదీసుకుంటుందా లేక నిజంగానే శాంతిని కోరుకుంటుందా అనేది ఒప్పందం వెలువడిన తర్వాతే తెలుస్తుంది. చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు ఆకాంక్షిస్తున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే, పరిణామాలు ఊహించలేనంత దారుణంగా ఉంటాయి. చరిత్రలో నిలిచిపోయే ఈ ఘట్టం మానవాళికి శాంతిని ప్రసాదిస్తుందా లేక యుద్ధానికి దారితీస్తుందా అనేది కాలమే నిర్ణయించాలి. ట్రంప్ వ్యాఖ్యల్లోని నిగూఢార్థాన్ని గమనిస్తే, ఆయన దౌత్యం కంటే ఒత్తిడికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్ నాయకత్వం తన దేశ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏ మేరకు రాజీ పడుతుందనేది అతి పెద్ద సవాలు. ఆ దేశంలోని కఠినవాదులు ఈ ఒప్పందానికి ఎంతవరకు మద్దతు ఇస్తారనేది కూడా కీలకమైన విషయం. ఇరాన్ ప్రజలు ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడాలని ఆశిస్తున్నారు. కాబట్టి నాయకత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నిర్ణయం తీసుకుంటుందని ఆశించవచ్చు. అమెరికా కూడా ఈ ఒప్పందం ద్వారా తన ప్రతిష్టను పెంచుకోవాలని భావిస్తోంది. ఇద్దరు నాయకులు తమ దేశ ప్రతిష్టను పణంగా పెట్టి ఈ చారిత్రక చర్చల్లో పాల్గొంటున్నారు. భవిష్యత్తు తరాలకు ఈ ఒప్పందం ఒక సందేశంగా మిగిలిపోవాలి. యుద్ధం వల్ల ఎవరికీ లాభం లేదని, చర్చలే సర్వరోగ నివారిణి అని ప్రపంచం గ్రహించాలి. అమెరికా, ఇరాన్ దేశాలు తమ పాత వైరాన్ని మర్చిపోయి, శాంతియుత సహజీవనం కోసం ప్రయత్నించాలి. ట్రంప్ తన హెచ్చరికలను పక్కన పెట్టి, చర్చలకు ప్రాధాన్యత ఇస్తేనే ఈ ప్రక్రియ విజయవంతం అవుతుంది. స్విట్జర్లాండ్ చర్చలు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకాలని ఆశిద్దాం. ప్రపంచ రాజకీయ ముఖచిత్రం మారే అవకాశం ఉన్న ఈ క్షణంలో, ప్రతి ఒక్కరూ అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. శాంతిని కోరుకునే వారందరూ ఈ ఒప్పందం విజయవంతం కావాలని కోరుకుంటున్నారు. ముగింపు దశకు చేరుకున్న ఈ చర్చలు ఏ మలుపు తీసుకుంటాయో చూద్దాం. అంతర్జాతీయ సమాజం కళ్లలో ఆశ ఉంది. దశాబ్దాలుగా ఉన్న ఉద్రిక్తతలు తొలగిపోయి, కొత్త సంబంధాలు ఏర్పడాలని ప్రపంచం కోరుకుంటోంది. ట్రంప్ వ్యాఖ్యలు కేవలం హెచ్చరికలు మాత్రమేనని, ఒప్పందం తర్వాత నిజమైన శాంతి వస్తుందని ఆశిద్దాం. పశ్చిమాసియాలో స్థిరత్వం ఏర్పడటం ప్రపంచం మొత్తం ఊపిరి పీల్చుకుంటుంది. ఇరాన్ అమెరికా కలిసి పని చేసే రోజులు వస్తాయని ఆకాంక్షిద్దాం. రాబోయే రెండు రోజులు చరిత్రలో నిలిచిపోయే రోజులు కానున్నాయి. ప్రపంచం ఇప్పుడు చర్చల ఫలితం కోసం వేచి చూస్తోంది. ఏది ఏమైనా మానవాళికి క్షేమకరమైన నిర్ణయం తీసుకోవడమే అత్యంత ముఖ్యమైన బాధ్యత.

# అంతా చల్లబడినట్లేనా?

**మొదటిపేజీ తరువాయి**



రాజకీయాలు ఎప్పుడు ఎలా మలుపు తిరుగుతాయో ఎవరూ ఊహించలేరనే దానికి ఇదొక నిదర్శనం. ప్రస్తుత సమాజంలో ప్రజలు రాజకీయ నాయకుల పోకడలను చాలా నిశితంగా గమనిస్తున్నారు. ఆవేశపూరితమైన వ్యాఖ్యలకంటే, ఆచరణాత్మకమైన పనులకే సామాన్యులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనేది వాస్తవం. ముఖ్యంగా పవన్ కల్యాణ్ అభిమానులు ఆయన వేసే ప్రతి అడుగును ఎంతో ఉత్సాహంగా చూస్తారు. రాజకీయాలకంటే మానవీయ విలువలకే ఎక్కువ విలువ ఇస్తారని నేడు జరిగిన హనుమకొండ పర్యటన మరోసారి రుజువు చేసింది. రాజకీయం అంటే కేవలం అధికార పోరాటం కాదు, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి కావడమేనని ఆయన మరోసారి చాటి చెప్పారు. ఈ పర్యటన రాజకీయాలకు అతీతంగా సాగడం విశేషం. హనుమకొండకు చెందిన నిరంజన్ అనే 17 ఏళ్ల బాలుడు డీఎండీ అనే అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నాడు. గత 5 ఏళ్లుగా మంచానికే పరిమితమై, బయటి ప్రపంచాన్ని చూడలేక ఇబ్బందులు పడుతున్నాడు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా అతను తన అభిమాన హీరో పవన్ కల్యాణ్‌ను ఒక్కసారైనా చూడాలని కోరుకున్నాడు. అతని ఆరాటం, ఆవేదన ఆ కుటుంబ సభ్యులను కలచివేసింది. ఈ విషయం గురించి తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఎంతో బాధ్యతతో స్పందించారు. హనుమకొండకు చేరుకున్న సమయంలో ఆయనకు ఎదురైన అపూర్వ స్వాగతం తెలంగాణ ప్రజల సంస్కృతిని ప్రతిబింబించింది. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఒక ప్రజా ప్రతినిధిగా ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. ఏపీ డెప్యూటీ సిఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, పవన్ కల్యాణ్ తన పాత పద్ధతిని మార్చుకోలేదు. దారి పొడవునా తనను చూడటానికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆయన అభివాదం చేశారు. ఎక్కడా గర్వం లేకుండా, తనను నమ్ముకున్న అభిమానుల కోసం సమయాన్ని కేటాయించారు. నిరంజన్ నివాసానికి వెళ్లినప్పుడు అక్కడ నెలకొన్న భావోద్వేగపూరితమైన వాతావరణం అందరినీ కదిలించింది. మంచంపై ఉన్న నిరంజన్‌ను చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు. అప్పటివరకు ఉన్న రాజకీయ గందరగోళం మొత్తం ఒక్కసారిగా తుడిచిపెట్టుకుపోయి, అక్కడ మానవీయ స్పర్శే ప్రధానంగా కనిపించింది. ఆ క్షణంలో అక్కడ ఎవరూ రాజకీయ నాయకుడిని చూడలేదు, ఒక గొప్ప వ్యక్తిత్వమున్న మనిషిని చూశారు. నిరంజన్‌తో పవన్ కల్యాణ్ మాట్లాడిన తీరు అందరి హృదయాలను గెలుచుకుంది. భవిష్యత్తుపై నిరంజన్‌కు ధైర్యం చెబుతూ, తాను త్వరలో చేస్తున్న ఓజీ2 సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు నిరంజన్‌నే చీఫ్ గెస్ట్‌గా పిలుస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట వినగానే నిరంజన్ ముఖంలో కనిపించిన సంతోషం వర్ణనాతీతం. జీవితంలో ఎంతోకాలంగా ఎదురుచూసిన కల నిజమైందని ఆ బాలుడు సంబరపడిపోయాడు. కేవలం మాటలతో సరిపెట్టకుండా, ఆ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సన్నివేశం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ ఉద్వేగానికి లోనుచేసింది. రాజకీయ నాయకులంటే కేవలం పదవుల కోసం పాకులాడేవారు కాదని, ఇలాంటి ఆపన్నహస్తం అందించే వారేనని ప్రజలు భావించారు. రాజకీయాలు ప్రాంతాలను, మనుషులను కలపడానికి ఉండాలి తప్ప, విభజించడానికి కాదని పవన్ కల్యాణ్ మొదటి నుండి చెబుతున్నారు. అదే మాటను హనుమకొండలో చేతల్లో చూపి నిరూపించారు. తెలంగాణ ప్రజలు కూడా అత్యంత ఆప్యాయతతో ఆయనకు స్వాగతం పలకడం ద్వారా పవన్ కల్యాణ్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రాంతీయ రాజకీయాల కంటే మించి, మానవత్వానికే పెద్దపీట వేయాలనే సందేశం ఈ పర్యటన ద్వారా వెళ్ళింది. తెలంగాణ గడ్డపై పవన్ కల్యాణ్ పట్ల వ్యక్తమైన ఈ ఆదరణ, భవిష్యత్ రాజకీయ మార్పులకు సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు. మనుషుల మధ్య దూరం పెంచే రాజకీయాలకు కాలం చెల్లిందని ఈ సంఘటన స్పష్టం చేసింది. అయితే తెలంగాణవాదం పేరుతో రాజకీయ మనుగడ సాగిస్తున్న కొన్ని శక్తులకు, నాయకులకు ఈ పరిణామాలు మింగుడు పడటం లేదు. పవన్ కల్యాణ్ ఇక్కడ పర్యటించడం, ప్రజలు అంతటి ఆదరణ చూపడం వారికి ఇబ్బందికరంగా మారింది. ఎక్కడ రాజకీయ లబ్ధి పొందుతారోననే భయం వారి మాటల్లో, చేతల్లో కనిపిస్తోంది. కానీ ఈ పర్యటనను వివాదాస్పదం చేయడానికి వారు ప్రయత్నించకపోవడం గమనార్హం. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి, విమర్శలకు దూరంగా సంయమనం పాటించిన తీరును అభినందించక తప్పదు. రాజకీయాల్లో గెలుపోటముల కంటే ఇలాంటి సంయమనం అత్యంత అవసరమని వారు గుర్తించినట్లున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలు ఒక కీలక మలుపులో ఉన్నాయి. ప్రజలు మార్పును కోరుకుంటున్న వేళ, నాయకులు వ్యవహరించే తీరులోనే వారి రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. పవన్ కల్యాణ్ పర్యటన కేవలం ఒక బాలుడిని పరామర్శించడానికే పరిమితమైనా, దాని వెనుక ఉన్న రాజకీయ సందేశం చాలా పెద్దది. రాబోయే రోజుల్లో రాజకీయాలు ఇలాగే మానవీయ కోణంలో సాగితే, సమాజంలో మార్పు ఖాయమని మేధావులు విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీల మధ్య ఉన్న విభేదాలు ప్రజల మధ్య ఉన్న ఆప్యాయతను దెబ్బతీయకూడదనేది ఈ పర్యటన ద్వారా అర్థమవుతోంది. రాజకీయాలను పక్కనపెట్టి మనిషి కోసం మనిషి పరితపించే రోజులు మళ్లీ వస్తున్నాయని ఈ సంఘటన రుజువు చేసింది. సమాజంలో ఎంతోమంది నిరంజన్‌లు తమ కోసం ఏదో ఒక సహాయం ఆశిస్తూ వేచి చూస్తున్నారు. అటువంటి వారికి ఆసరాగా నిలిచే నాయకుడు ఎవరైనా, ప్రజలు వారిని నెత్తిన పెట్టుకుంటారనడంలో సందేహం లేదు. పవన్ కల్యాణ్ పర్యటన ఇందుకు నిదర్శనంగా మిగిలిపోతుంది. రాజకీయాల పేరుతో నిత్యం రచ్చ చేసుకునే నేతలు, ఇలాంటి అంశాల నుంచి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే రాజకీయాలకు గౌరవం పెరుగుతుంది.

# రేవంత్ వల్లే ఏపీ నేతల పెత్తనం

**మొదటిపేజీ తరువాయి**



జోక్యం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వారానికి 3 రోజులు హైదరాబాద్‌లో తిష్ట వేసి రాజకీయ క్రీడ నడుపుతున్నారని ఆమె దుయ్యబట్టారు. స్వరాష్ట్రంలో మన నాయకత్వం బలహీనంగా ఉండటం వల్లే బయటి శక్తులు పెత్తనం చెలాయిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని కవిత గుర్తు చేశారు. సింగరేణిని కాపాడాలంటే కేంద్ర ప్రభుత్వం అధిక సంఖ్యలో బొగ్గు బావులను కేటాయించాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. భూగర్భ గనుల తవ్వకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని సూచించారు. అండర్ గ్రౌండ్ మైనింగ్ ద్వారా కార్మికుల ఉపాధిని కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపడం లేదని ఆమె విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు. 10 సంవత్సరాల పోరాటం తర్వాత లభించిన ఈ రాష్ట్రాన్ని మనమే ఏలుకోవాలని ఆమె ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందని కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ పథకాల అమలుకు నిధులు కరువయ్యాయని, అప్పులు పుట్టడం లేదని ఆమె ఆరోపించారు. పరిస్థితి ఎంతలా దిగజారిందంటే మహారాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి ఫోన్ చేస్తే ఆయన ఎత్తని స్థితిలో ఉన్నారని ఆమె ఎద్దేవా చేశారు. ఇది తెలంగాణ పరువును గాలిలో కలిపేయడమేనని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉన్న గౌరవాన్ని దిగజార్చడమేనని ఆమె వ్యాఖ్యానించారు. ఇంతటి దయనీయ స్థితిలో ఉన్న పాలనను చూసి ప్రజలు విస్తుపోతున్నారని ఆమె పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చేతగానితనం వల్ల తెలంగాణ పరువు అంతర్జాతీయ స్థాయిలో కూడా మసకబారుతోందని ఆమె ఆరోపణలు చేశారు. హైదరాబాద్ నగరంలోని అమెరికన్ కాన్సులేట్‌కు వెళ్లే ప్రధాన రహదారికి డొనాల్డ్ ట్రంప్ అవెన్యూగా పేరు మార్చడంపై కవిత నిప్పులు చెరిగారు. ఎంతో మంది అమరుల త్యాగాల పునాదుల మీద నిలబడిన తెలంగాణలో ఒక్క మహనీయుని పేరు కూడా రేవంత్ రెడ్డికి గుర్తుకు రాకపోవడం దారుణమని ఆమె విమర్శించారు. ఎందరో తెలంగాణ పోరాట యోధులు ఉన్నప్పటికీ వారందరినీ విస్మరించి విదేశీ నాయకుడి పేరు పెట్టడం స్థానిక ప్రజలను అవమానించటమేనని ఆమె పేర్కొన్నారు. అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్ళిన మన బిడ్డలు, అక్కడి ప్రభుత్వ విధానాల కారణంగా ఇబ్బందులు పడుతుంటే, ఇక్కడి రోడ్లకు ట్రంప్ పేరు పెట్టడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆమె సూటిగా ప్రశ్నించారు. ట్రంప్ విధానాల వల్ల అమెరికాలో తెలంగాణ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక వ్యక్తిగత స్వార్థం దాగుందని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబానికి అమెరికా వీసాలు సులభంగా రావాలనే ఉద్దేశంతోనే ఈ చర్యకు పాల్పడ్డారని ఆమె తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం పాలనను వాడుకోవడం సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇంతటి సంకుచితంగా ఆలోచించడం రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేదని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆమె హెచ్చరించారు.తెలంగాణ అస్తిత్వం కోసం ఉద్యమాలు చేస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయాలు ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తాయని కవిత చెప్పారు. మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన వేళ, విదేశీ నేతల ముందు సాగిలపడటం ద్వారా రేవంత్ రెడ్డి తన అసమర్థతను చాటుకుంటున్నారని ఆమె అన్నారు. హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో ఇలాంటి వివాదాస్పద నిర్ణయాలు తీసుకుని నగర ప్రతిష్టను మంటగలుపుతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రజల కోసం ఆలోచించకుండా కేవలం వీసా రాజకీయాల కోసం రాష్ట్రాన్ని వాడుకోవడం దురదృష్టకరమని ఆమె విచారం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలే రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని ఆమె స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటానని కవిత భరోసా ఇచ్చారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా ఉండటం సమర్థనీయం కాదని ఆమె అన్నారు. 11 ఇంక్లైన్ కార్మికుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల శ్రమతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం తగదని ఆమె అన్నారు. కార్మిక సంఘాలన్నీ ఏకమై హక్కుల సాధన కోసం పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో తాను ముందుండి నడిపిస్తానని ఆమె హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పాలనాపరమైన లోపాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని కవిత హెచ్చరించారు. 24 గంటల పర్యవేక్షణ ఉండాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిర్వీర్యమైందని, అధికారులు చేతులు కట్టుకుని చూస్తున్నారని ఆమె విమర్శించారు. ప్రతి రంగంలోనూ అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలను నిలిపివేయడం ద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె మండిపడ్డారు. పాలనపై పట్టు లేని రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యలను సహించేది లేదని కవిత హెచ్చరించారు. అమరవీరుల త్యాగాలను అవమానించే విధంగా వ్యవహరించే వారెవరైనా సరే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆమె అన్నారు. ట్రంప్ అవెన్యూ పేరును వెంటనే తొలగించి, ఆ రహదారికి తెలంగాణకు చెందిన గొప్ప పోరాట యోధుల పేరును పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# పింఛన్లలో భారీ కోత

**మొదటిపేజీ తరువాయి**



కాకుండా నిజమైన బాధితులకు మేలు చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది. ఇప్పటివరకు జరిగిన సమీక్షలో ఆశ్చర్యకరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం సుమారు 1.28 లక్షల మందిని పింఛన్ల జాబితా నుంచి తొలగించేందుకు రంగం సిద్ధమైంది. పింఛన్ పొందుతున్న వారిలో ఇప్పటికే మరణించిన వారు ఉన్నట్లు గుర్తింపు లభించింది. మరికొందరు స్థానికంగా అందుబాటులో లేకపోవడం, బ్రతికి ఉన్నా వేరే ప్రాంతాలకు తరలి వెళ్లడం వంటి అంశాలు ప్రాథమిక దర్యాప్తులో స్పష్టమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులు, ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారు, అధిక మొత్తంలో సాగు భూమి కలిగిన ధనికులు పింఛన్లను పొందుతున్నట్లు తేలింది. ఈ అనర్హులను వెంటనే తొలగించాలని అధికారులు సిఫార్సు చేయగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అనర్హుల తొలగింపు ప్రక్రియ ఒకవైపు జరుగుతుండగా, మరోవైపు కొత్త వారిని గుర్తించే కార్యక్రమం వేగవంతమైంది. సుమారు 48 వేల మంది కొత్త లబ్ధిదారులను చేర్చుకోవడానికి అవసరమైన జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఇందులో ముఖ్యంగా దివ్యాంగులు, వితంతువుల పేర్లు ప్రాధాన్యత క్రమంలో ఉన్నాయి. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేశారు. త్వరలోనే ఈ కొత్త లబ్ధిదారుల వివరాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. దీనివల్ల నిరుపేద కుటుంబాలకు సకాలంలో సాయం అందే అవకాశం ఉంటుంది. నిజమైన లబ్ధిదారులను గుర్తించే క్రమంలో ప్రభుత్వం సాంకేతికతను జోడించింది. గతంలో మాదిరిగా కాకుండా డిజిటల్ డేటా సాయంతో అనర్హులను వేరు చేస్తున్నారు. ఈ ప్రక్రియ వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడటం సులభమవుతోంది. పింఛన్ల తొలగింపు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ అందాలనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారుల బృందం చెబుతోంది. పాత జాబితాలోని అక్రమాలను తొలగించడం ద్వారా సిస్టమ్‌ను ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ ఏరివేత ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాల సిబ్బందిని ఈ బాధ్యతల్లో భాగస్వాములను చేశారు. ఫిర్యాదులు రాకుండా ప్రతి ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిర్ధారించుకున్నారు. చనిపోయిన వారి పేర్లు జాబితాలో ఉండటం వల్ల గతంలో నిధులు వృధా అయ్యేవి. ఇప్పుడు ఆ లోపాలను సరిదిద్దడం ద్వారా వందల కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము ఆదా అవుతోంది. ఈ నిధులను అర్హులైన పేదల సంక్షేమానికి మళ్లించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. కొత్త లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసిన తర్వాత ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను పెంచనున్నారు. పింఛన్ పొందే అర్హత ఉండి కూడా ఇప్పటివరకు దక్కని వారిని గుర్తించడం సవాలుతో కూడుకున్న పని. దివ్యాంగులు, వితంతువులు వంటి బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నారు. అధికారులు చేసిన పరిశీలనలో అనేక కుటుంబాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నట్లు వెల్లడైంది. వారి జీవితాల్లో వెలుగులు నింపేలా ఈ పింఛన్ల పంపిణీ ఉండాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోంది. ప్రక్రియ మొత్తం పూర్తయ్యాక పంపిణీని మరింత వేగవంతం చేస్తారు. రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. పింఛన్ల పెంపు అనేది ప్రజల్లో ఉన్న ప్రధాన డిమాండ్లలో ఒకటి. ప్రస్తుతం ఈ ఏరివేత ప్రక్రియ పూర్తయ్యాక పింఛన్ల మొత్తాన్ని పెంచే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనర్హులను తొలగించడం ద్వారా వచ్చే మిగులు నిధులను పింఛన్ పెంపునకు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల ఆర్థిక భారం పెరగకుండానే లబ్ధిదారులకు మెరుగైన మొత్తం అందించే అవకాశం ఉంటుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. పింఛన్ల పెంపుపై సామాన్యుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. గత కొంతకాలంగా పెరుగుతున్న ధరలతో పింఛన్ల మొత్తాన్ని పెంచాలనే కోరిక అన్ని వర్గాల నుంచి వినిపిస్తోంది. అనర్హుల తొలగింపు ద్వారా ఖజానాకు కలిగే ప్రయోజనం ఈ పెంపునకు మార్గం సుగమం చేస్తోంది. త్వరలోనే ఆర్థిక శాఖతో చర్చలు జరిపి పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొత్త పింఛన్ల పంపిణీతో పాటు మొత్తాన్ని పెంచడం వల్ల పేద కుటుంబాలకు పెద్దపీట వేసినట్లు అవుతుంది. ప్రభుత్వ నిర్ణయం కోసం లబ్ధిదారులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. సామాజిక బాధ్యతతో ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. ఏ వ్యవస్థ అయినా పారదర్శకంగా ఉన్నప్పుడే ప్రజలకు చేరువవుతుంది. అనర్హులను తొలగించి నిజమైన వారికి అవకాశాలు ఇవ్వడం వల్ల ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం పెరుగుతుంది. రాజకీయ పార్టీల విమర్శలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ప్రభుత్వ సంకల్పం ఇందులో కనిపిస్తోంది. చిన్నపాటి పొరపాట్లు లేకుండా ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులు కృషి చేస్తున్నారు. వచ్చే కొన్ని రోజుల్లోనే స్పష్టమైన మార్పులను ప్రజలు చూడనున్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం నూతన ఒరవడిని సృష్టిస్తోంది. డిజిటలైజేషన్ ద్వారా డేటాను క్రోడీకరించడం వల్ల తప్పులు తగ్గుతున్నాయి. భవిష్యత్తులో కూడా పింఛన్ల జాబితాను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల్లో మార్పులు చేయడం ప్రభుత్వ బాధ్యత. అర్హులైన పేదలకు సకాలంలో సాయం అందిస్తూ, ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం సత్ఫలితాలను ఇస్తుంది. పింఛన్ల ఏరివేత, పెంపు ప్రక్రియల ద్వారా పేదరికం లేని సమాజ స్థాపనకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ సామాజిక మార్పు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు పునాది కానుంది.

## ఎమ్మెల్యే వీరేశంపై అనవసర వ్యాఖ్యలు మానుకోవాలి

**పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**



**చిట్యాల విశాలభారతి:** నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎల్‌అండ్ టీ సంస్థ మెట్రో రైలు మొదటి దశలోనే నష్టాలు వస్తున్నాయని చేతు లెత్తేసిన పరిస్థితిలో, ప్రజల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం టేకోవర్ చేసుకుంటోందని తెలిపారు. మెట్రో రైలు రెండో దశ పనుల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, అలాంటి సమయంలో ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం సరైంది కాదని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని చిరుమర్తి లింగయ్యకు హెచ్చరించారు. ఎవరు ఎంటో ప్రజల ముందే నిరూపించుకుందాం అంటూ పోకల దేవదాసు సవాల్. వేముల వీరేశం స్వగ్రామానికి వెళ్లి ఆయన వ్యక్తిత్వం తెలుసుకుందాం.. అలాగే మీ గ్రామానికి వెళ్లి ప్రజలను అడిగి నిజాలు తెలుసుకుందాం అంటూ సవాల్ విసిరారు.ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్,కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.30 వేల ఆర్థిక సహాయం

**వ్యాల్ల హరీష్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామగుండం నియోజకవర్గం**



**విశాలభారతి జనగామ:** శ్రీ పాటి అభయాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి పనుల కోసం ఆలయ కమిటీ అధ్యక్షులు నడిపెల్లి గోపాలరావు, జనగామ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామల,రమేష్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన దేవాలయ అభివృద్ధి కోసం రూ.30,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీలం సంజీవ్ పటేల్, ఆరేళ్ల రవితేజ, పోలాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు, దాతలు ముందుకు రావాలని వారు కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష



**విశాలభారతి గోదావరిఖని:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్&డ్రైవ్ లో దొరికిన ఒక వ్యక్తిని, ప్రిన్సిపుల్ కోర్టు మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకట్ సచిన్ రెడ్డి ముందు హాజరుపరుచగా ఒక వ్యక్తి కి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది . మరియు వాహనానికి సంబంధించిన పత్రములు మరియు టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మరియు రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనాన్ని అతివేగంగా నడపరాదని సిఐ తెలియజేయడం జరిగింది.

## ఎన్టిపిసి రామగుండం సీస్సార్ సహకారం



**విశాలభారతి గోదావరిఖని:** కార్పొరేట్ సామాజిక బాధ్యత సామాజిక అభివృద్ధి సీస్సార్ సి డి కార్యక్రమంలో భాగంగా, ఎన్ టి పి సి రామగుండం ఈ ప్రాంతంలోని ప్రజా రవాణా వ్యవస్థకు తన మద్దతును అందించింది. ఇందులో భాగంగా, ప్రయాణికుల సౌకర్యార్థం అవసరమైన వసతులను కల్పించింది. ఈ చొరవలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గోదావరిఖని డిపో మేనేజర్‌కు స్టెయిన్‌లెస్ స్టీల్ 3సీటర్ బెంచీలు మరియు వాటర్ కూలర్లను అందజేశారు. అలాగే, దక్షిణ మధ్య రైల్వే రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ఆఫీసర్‌కు కూడా 4 స్టెయిన్‌లెస్ స్టీల్ 3సీటర్ బెంచీలు మరియు వాటర్ కూలర్లను అందించారు.ఈ ముఖ్యమైన రవాణా కేంద్రాల వద్ద ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడం మరియు ప్రజా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ వసతుల కల్పన యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ వస్తువుల అప్పగింత కార్యక్రమాలలో ఎన్ టి పి సి రామగుండం, టి జి ఎస్ ఆర్ టి సి మరియు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఇటువంటి సీస్సార్ కార్యక్రమాల ద్వారా,ఎన్ టి పి సి రామగుండం సామాజిక సంక్షేమం మరియు ప్రజా సౌకర్యాల అభివృద్ధికి తనవంతు కృషిని కొనసాగిస్తోంది, తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.

## రూ.20 కోట్లతో రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

**పాలకుర్తి శాసన సభ్యురాలు ఎమ్ఎల్ఏ యశస్విని రెడ్డి**



**దేవరుప్పుల విశాల భారతి :** మండలం,అప్పిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రహదారులు మరియు భవనముల శాఖ (పిడబ్లుడి) ఆధ్వర్యంలో చేపట్టనున్న పీడబ్ల్యూడీ రోడ్డు నుండి కొలుకొండ వరకు వయా చిన్నమదూర్,అప్పిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా వెళ్లే రహదారిని రెండు వరసల (టూ లేన్) రహదారిగా విస్తరించే పనులకు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. సెంట్రల్ రోడ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సిఆర్ఐఎఫ్) నిధుల ద్వారా రూ.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నామని,ఈ రహదారి పూర్తయితే కొలుకొండ, చిన్నమదూర్, అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధనవంతి,కొడకండ్ల ఏఎంసి చైర్పర్సన్ నల్ల ఆండాలు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్ష సర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ విశాల భారతి:** నక్ష (నక్ష) సర్వే పైలట్ ప్రాజెక్టు కింద మహబూబాబాద్ పట్టణంలో కొనసాగుతున్న ఇండ్ల సర్వే పనులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం సాయంత్రం స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని గుమ్మడూరు, జామండ్లపల్లి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు మరియు మార్గదర్శకాల ప్రకారం సర్వేలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే ప్రక్రియ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి వివరాలను సమగ్రంగా నమోదు చేసి, క్షేత్రస్థాయిలో పక్కా సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సర్వే పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్‌కు, ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు నక్ష సర్వే పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ వివరించారు. సర్వే ప్రక్రియలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నక్ష సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మహబూబాబాద్ జిల్లాలో ముమ్మరంగా నేల సర్వే

**రైతులకు వరంగా డిజిటల్ నేలపటాలు**



**మహబూబాబాద్,విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా నేల మరియు భూ వినియోగ సర్వే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డిజిటల్ వ్యవసాయ మిషన్‌లో భాగంగా "భారతీయ నేల రకాల పటాల తయారీ పథకం" కింద ఈ సర్వే చేపట్టారు. తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్ (టీజీఆర్ఏసీ) ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో నేల నమూనాల సేకరణ, విశ్లేషణ పనులు శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్నాయి.

**నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

టీజీఆర్ఏసీ హైదరాబాద్ డైరెక్టర్ ఆదేశాల మేరకు క్వాలిటీ కంట్రోల్ (క్యూసీ) బృందం జిల్లాలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించింది. ప్రాజెక్ట్ మేనేజర్ ఏ.ఎస్. హరీష్, కన్సల్టెంట్ డాక్టర్ బి.ఆర్.ఎం. రావు మట్టి నమూనాల సేకరణ ప్రక్రియను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.

**ఉపగ్రహ చిత్రాల ఆధారంగా సర్వే**

జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిధిలోని అధికారులు, శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల సహాయంతో వివిధ ప్రాంతాల నుంచి మట్టి నమూనాలను సేకరిస్తున్నారు. సేకరించిన నమూనాలను హైదరాబాద్‌లోని ప్రత్యేక ప్రయోగశాలలో పరీక్షించి భూమి సాంద్రత, భూసారం, నేల లక్షణాలు, రసాయనిక గుణాలను విశ్లేషిస్తున్నారు.

**డిజిటల్ నేలపటాల తయారీ**

ప్రయోగశాల ఫలితాల ఆధారంగా జిల్లాలోని నేల రకాలపై అత్యాధునిక డిజిటల్ పటాలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నారు. ఈ పటాల ద్వారా ఏ ప్రాంతంలో ఎలాంటి నేల ఉందో, భూసారం స్థాయి, నేల లోతు వంటి వివరాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

**రైతాంగానికి ఉపయోగకరమైన సమాచారం**

డిజిటల్ నేలపటాల ద్వారా రైతులు తమ భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకోవచ్చు. అలాగే ఎరువులను ఎంత మోతాదులో వినియోగించాలి, ఏ పంటలు అధిక దిగుబడిని ఇస్తాయనే విషయాలపై శాస్త్రీయ అవగాహన పొందగలుగుతారు. దీంతో సాగు ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ప్రైవేట్ స్కూల్ల దోపిడి అరికట్టాలి

**అధిక ఫీజులు పుస్తకాల విక్రయాలతో తల్లిదండ్రులపై భారం మోపుతున్న ప్రైవేటు పాఠశాలలు**

**ఆలేరు, విశాలాభారతి:**



ఆలేరులో ప్రైవేటు పాఠశాలల దోపిడి రోజు రోజుకు పెరుగుతుందని తల్లిదండ్రుల కష్టార్జితం సంపాదన ఫీజులు పుస్తకాల విక్రయాల పేరుతో దోసుకుంటున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడిఎఫ్ యూ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్, జిల్లా కార్యదర్శి ఆర్ ఉదయ్ ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఆలేరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలను కూడా విక్రయిస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పాఠశాల యజమాన్యాలకు పుస్తకాల విక్రయించే హక్కు లేకపోయినా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఈ అక్రమాలు కొనసాగుతున్నాయి అని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలను విరుద్ధంగా కొన్ని పాఠశాలల తమకు దుకాణాలను పుస్తకాలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని మార్కెట్లో తక్కువ ధరకు లభించే పుస్తకాలను అధిగ ధరలు విక్రయిస్తూ దోపిడీ చేస్తున్నాయని, ఆరోపిస్తున్నారు. ట్యూషన్ ఫీజులు, ప్రత్యేక పూజలు, రవాణా తీసిన రవాణా ఫీజులు పేరుతో భారీ మొత్తంగా వసూలు చేస్తూ మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తిత్వం చేశారు. విద్య అనేది అందరి హక్కు అయినప్పటికీ దానిని లాభదాయక వ్యాపారంగా మార్చడం దుర్మార్గమని పేర్కొన్న వారు జిల్లా విద్యాధికారులు వెంటనే ప్రైవేటు పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి అక్రమ ఫీజులను వసూలు పుస్తకాల విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు లేని పక్షంలో పి డి ఎఫ్ యు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామిడాల మహేష్, కల్లేపు ప్రణయ్, బన్నీ,విశాల్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న శంకర్‌కు పరామర్శ

**అండగా ఉంటామని హామీ ఇచ్చిన బాదావత్ సురేష్**

**చిన్నగూడూర్ విశాల భారతి:**

సమాజ సేవ పట్ల నిబద్ధతతో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం ప్రతి ప్రజాప్రతినిధి, నాయకుడి బాధ్యత అని బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బాదావత్ సురేష్ అన్నారు. చిన్నగూడూరు మండలం మేఘ్యతండా గ్రామపంచాయతీకి చెందిన బాదావత్ శంకర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన బుధవారం శంకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సురేష్, ఆయనకు ధైర్యం చెబుతూ పండ్లు పంపిణీ చేశారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనోధైర్యం నింపారు. శంకర్ త్వరగా కోలుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అనంతరం బాదావత్ సురేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా, ఆరోగ్య సమస్యలు ఎదురైనా తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గ్రామాల్లోని పేద, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సామాజికంగా, మానసికంగా అండగా నిలవడం



ద్వారా వారికి ధైర్యం కల్పించవచ్చని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాదావత్ లక్ష్మణ్, బాదావత్ శ్రీనివాస్, బాదావత్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ సందర్భంగా శంకర్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో అండగా నిలుస్తున్న బాదావత్ సురేష్ సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు.

## జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**మహబూబాబాద్ విశాల భారతి:**

జూన్ 28 నుండి 30 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. రవి రాథోడ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డా. రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమానికి అవసరమైన వ్యాక్సిన్ పంపిణీ, కోల్డ్ చైన్ నిర్వహణ, బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది శిక్షణ, పర్యవేక్షణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు మరియు పోలియో బూత్‌లకు వ్యాక్సిన్‌ను సకాలంలో పంపిణీ చేసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 28న పోలియో బూత్‌ల ద్వారా 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయనుండగా, జూన్ 29 మరియు 30 తేదీలలో ఇంటింటి సందర్శన ద్వారా మిగిలిన పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారు. జిల్లాలో సుమారు 55 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర్ణయించినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా విస్తరణ మరియు మీడియా అధికారి రాజ్‌కుమార్, ఆరోగ్య విద్యాధికారి పురుషోత్తం, సబ్ యూనిట్ అధికారి వి. శ్రీనివాస్, ఆరోగ్య సహాయకులు కె.ఎల్.ఎన్. స్వామి, ఎస్. శ్రీనివాస్, పి. లింగారెడ్డి, అనిల్, సత్యనారాయణ, ఫార్మసిస్ట్ రామారావు పాల్గొన్నారు.

## భద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**కురవి విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలంలోని బలపాల గ్రామానికి చెందిన ప్రముఖ వృద్ధుడు నామ భద్రయ్య ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, మాజీ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఆమె, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భద్రయ్య మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచిస్తూ వారికి ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడిన సత్యవతి రాథోడ్, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నామ రమేష్, ముండ్ల రమేష్, భత్తుల వెంకన్న, నామ సైదులు, ముండ్ల శ్రీను, ఐలి నరహరిగౌడ్, బోడ శ్రీను నాయక్, గుగులోత్ నెహ్రూ నాయక్, ముండ్ల భద్రయ్య, రొయ్యల నాగేశ్వరరావు, మొగిలిచర్ల లక్ష్మీనారాయణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్



**మహబూబాబాద్ విశాలభారతి:** గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశిరామ్ నాయక్ బుధవారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, ముత్యాలమ్మగూడెంను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న బడిబాట కార్యక్రమం, విద్యార్థుల నమోదు ప్రక్రియ, విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాలలో అడ్మిషన్ నమోదును మరింత వేగవంతం చేయాలని డిప్యూటీ డైరెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు గ్రూపుల వారీగా విభజించుకుని ప్రతిరోజూ వివిధ గ్రామాలను సందర్శిస్తూ విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారాన్ని అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రోజువారీ విద్యార్థుల నమోదు రిజిస్టర్లను పరిశీలించి, నమోదు ప్రక్రియపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. కోటేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ సందర్శనతో పాఠశాలలో అడ్మిషన్ల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు మరింత కృషి చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## నామా భద్రయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ



**కురవి విశాలభారతి:** కురవి మండలంలోని బలపాల గ్రామానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ నామా రమేష్ తండ్రి నామా భద్రయ్య ఇటీవల స్వర్గస్తులవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం నామా రమేష్ నివాసానికి వెళ్లి నామా భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు వారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, భద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి తమ పూర్తి అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు తోట లాలయ్య, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, ముండ్ల రమేష్, నామా సైదులు, గుగులోతు రామ్‌లాల్ నాయక్, బత్తుల వెంకన్న, నగేష్, దేవేందర్, ఉపేందర్, నాగరాజు తదితరులు పాల్గొని నామా భద్రయ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్**



**విశాలభారతి గోదావరిఖని:** పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు మరియు బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సును సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు,ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నైపుణ్యం కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని సూచించారు.విద్యార్థులను ఎక్కించే సమయంలో,దించే సమయంలో నిర్దేశించిన ప్రదేశాల్లోనే బస్సులను నిలిపివేయాలని తెలిపారు.డ్రైవర్లు అతివేగంగా వాహనాలు నడపకూడదని, ఓవర్‌టేకింగ్ చేయరాదని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం లేదా సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు చేసే ఏ తప్పిదానికైనా సంబంధిత పాఠశాల లేదా కళాశాల యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ రెడ్డి, ఎన్‌టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి,రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ఐ రవికుమార్, పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు,బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల నెరవేరింది

- **చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్**
- **కనకమామిడి, ఎలకగూడ, కుతుబుద్దీన్‌గూడలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం**



**మొయినాబాద్, జూన్ 17 (విశాలభారతి):** ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల సాకారమైందని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. మొయినాబాద్ మండలంలోని కనకమామిడి, ఎలకగూడ, కుతుబుద్దీన్‌గూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పామేన భీమ్ భరత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను నెరవేర్చుతున్నారని పేర్కొన్నారు. పేదల కోసం గృహ వసతి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని, నిరుపేద కుటుంబాలకు భరోసాగా నిలుస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాల ద్వారా ప్రతి అర్హ కుటుంబానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, వైస్ ప్రెసిడెంట్ మర్రి రవీందర్ రెడ్డి, సత్యనారాయణ, జయరామ్ రెడ్డి, నిరంజన్ గౌడ్, కేబుల్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, చిలుకూరు రాజు, మాజీ ఎంపీటీసీ గణేష్ గౌడ్, విఠల్ యాదవ్, మినాజొద్దీన్, జంగయ్య, రామారావు, సాదిక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మణికొండలో వర్షాల ముందస్తు జాగ్రత్తలు – అధికారుల సమీక్ష సమావేశం




**రాజేంద్రనగర్, విశాల భారతి :** గౌరవ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి సృజన గారి ఆదేశాల మేరకు నార్సింగ్ సర్కిల్ 45 ఉప కమిషనర్ ఆధ్వర్యంలో మణికొండ వార్డులో వర్షాకాలానికి సంబంధించిన ముందస్తు జాగ్రత్తలపై ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్రీమ్స్ విలాస్ సమీపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొని, రాబోయే వర్షాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. డ్రైనేజీ వ్యవస్థ శుభ్రత, నీటి నిల్వలు నివారణ, మురుగు కాలువల క్లియరెన్స్, రహదారుల మరమ్మతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, డి.ఈ. శివ సాయి, ఏఈలు శివప్రసాద్, సంతోష్, శ్రీనేష్ పాల్గొన్నారు. అలాగే శానిటేషన్ సూపర్వైజర్లు లచ్చిరాం, సంపత్ గారు, వార్డు సిబ్బంది, వర్క్ ఇన్స్పెక్టర్లు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల్ విజయలక్ష్మికి శుభాకాంక్షలు

**మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వక భేటీ.. కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్ష**




**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన గద్వాల్ విజయలక్ష్మిని ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం ఆమె కార్యాలయంలో హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ మేయర్‌గా పనిచేసిన సమయంలో గద్వాల్ విజయలక్ష్మి ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. మహిళల హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం ఆమె కొత్త బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మహిళా కమిషన్ ద్వారా మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళల భద్రత, సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తానని తెలిపారు. ఈ భేటీలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## సంగీగూడలో గుట్కా గ్యాంగ్‌పై పోలీసుల గర్జన..! కిరాణా షాపులపై ఈగిల్ టీం తనిఖీలు




**రాజేంద్రనగర్, విశాల భారతి:** శంషాబాద్ పోలీసులు, ఈగిల్ టీం నార్కోటిక్ డ్రగ్ విభాగం సంయుక్తంగా సంగీగూడ ఎక్స్ రోడ్ పరిధిలోని కిరాణా దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు మరియు ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షేక్ రేహాన్ పాషా, షేక్ సోహైల్ నిర్వహిస్తున్న కిరాణా దుకాణాల్లో నిషేధిత టోబాకో, గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిషేధిత వస్తువులను విక్రయిస్తున్నందుకు సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రేమ వివాదం తర్వాత యువకుడు అదృశ్యం



**పోలీసులు దర్యాప్తు ప్రారంభం**

**రాజేంద్రనగర్, విశాలభారతి :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి అదృశ్యమైన ఘటన నమోదు అయింది. వివరాల ప్రకారం, కుత్బుల్లాపూర్‌లోని విమానపురి కాలనికి చెందిన ఎడిచర్ల చిరంజీవి (35) తన బావమరిది దోసాడ రాహుల్ (32) కనిపించడంలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాహుల్ గత సంవత్సరం నుంచి తిమ్మాపూర్ గ్రామ పరిధిలోని కోకోటినీ (చాక్లెట్ కంపెనీ)లో పనిచేస్తున్నాడు. జీడిమెట్ల నుండి ప్రతిరోజూ ప్రయాణం కష్టంగా ఉండటంతో, రెండు రోజుల క్రితం ఘన్సిమియాగూడ గ్రామంలో అదే కంపెనీలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న కృష్ణ అనే వ్యక్తి గదిలో నివాసం ఉంటూ అక్కడి నుంచే పనికి వెళ్తున్నాడు. ఈ నెల 17వ తేదీ ఉదయం సుమారు 7 గంటల సమయంలో రాహుల్ స్నేహితుడు సురేష్ ఫోన్ చేసి, రాహుల్ గదిలో కనిపించడం లేదని, అతని ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉందని తెలిపాడు. అనంతరం ఫిర్యాదుదారుడు కూడా రాహుల్ మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్‌గా వచ్చింది. కంపెనీలో పనిచేసే సహచరులను విచారించగా, గత 16వ తేదీ రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో రాహుల్ అదే కంపెనీలో పనిచేస్తున్న కవిత అనే యువతితో ఫోన్‌లో గొడవపడినట్లు తెలిసింది. ఈ సమయంలో తాను చనిపోతానని బెదిరించి, TS08GB1536 నంబర్ గల డ్యుయో బైక్‌పై గది నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. రాహుల్ మరియు కవిత గత మూడు సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. రాహుల్ ఎత్తు సుమారు 5 అడుగులు, తెల్లటి వర్ణం, బ్రౌన్ రంగు టీషర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలు మాట్లాడగలడు. ఫిర్యాదుదారుడు కంపెనీ పరిసరాలు మరియు బంధువుల వద్ద వెతికినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు శంషాబాద్ పోలీసులు తెలిపారు.

## నూతన లైబ్రరీ భవనాన్ని ఎస్సీ బాలికల హాస్టల్‌కు కేటాయించాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

**చేవెళ్ల, విశాల భారతి :**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న లైబ్రరీ భవనాన్ని ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌కు కేటాయించాలని స్థానిక ఆర్డీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, 2018లో చేవెళ్లకు ఎస్సీ బాలురు, బాలికల కళాశాల హాస్టళ్లు మంజూరు అయినప్పటికీ ఇప్పటి వరకు అవి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. హాస్టల్ భవన యజమానులకు అద్దె సమయానికి చెల్లింపులు జరగకపోవడంతో వారు భవనాలను ఇవ్వడానికి ముందుకు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ, ఎస్సీ విద్యార్థులకు తగిన సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం జరుగుతోందని విమర్శించారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు వెంటనే స్పందించి ఎస్సీ బాలికల వసతిగృహం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు తదితరులు పాల్గొన్నారు.

## నాలా ఆక్రమణలపై బీజేపీ ఆందోళన

**అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని డిమాండ్.. నోటీసులు జారీ చేస్తామని జీహెచ్ఎంసీ హామీ**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :**




వనస్థలిపురం గుంటి జంగయ్య కాలనీ, బైరమల్‌గూడ చెరువు ప్రాంతాల నుంచి లింగోజిగూడ మీదుగా వివిధ కాలనీల గుండా ప్రవహించి సరూర్‌నగర్ చెరువులో కలిసే వర్షపు నీటి కాలువను అక్రమంగా పూడ్చివేస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ఎల్‌బీనగర్ సర్కిల్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. బీజేపీ ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. సుమధుర ఇన్ఫ్రాకన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జీహెచ్ఎంసీ అధికారులతో కుమ్మక్కై గతంలో ఉన్న నాలా పరిమాణాన్ని తగ్గించి, సహజసిద్ధంగా సాగే వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకిగా అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాల కారణంగా భవిష్యత్తులో వర్షాకాలంలో పరిసర కాలనీలు జలమయం అయ్యే ప్రమాదం ఉందని, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. నాలా ఆక్రమణలను వెంటనే తొలగించి సహజ ప్రవాహాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆందోళన నేపథ్యంలో అక్కడికి చేరుకున్న జీహెచ్ఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్తీక్‌తో బీజేపీ నాయకులు చర్చలు జరిపారు. సమస్యపై స్పందించిన ఆయన, అక్రమ నిర్మాణాల అంశాన్ని పరిశీలించి వెంటనే సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో బీజేపీ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమించారు. నాలా పరిరక్షణ విషయంలో అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, స్థానిక కాలనీల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనుల జాప్యంపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం



- **రోడ్ల ధ్వంసం, పైప్ లైన్ల లీకేజీలపై అసహనం**
- **ప్రజలు అవస్థలు పడుతున్నా నిర్లక్ష్యం వీడరా**
- **సమస్య తీవ్రతను గుర్తించి స్పందించకపోవడం సరైందికాదు**
- **పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగిచాలి**
- **కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
- **అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఎమ్మెల్యే**

**పాల్వంచ విశాలభారతి:**

మిషన్ భగీరథ పైపులైన్ పనుల జాప్యం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణ పరిధిలో జరుగుతున మిషన్ భగీరథ పైపులైన్ పనులతో ధ్వంసం అయిన రోడ్లను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని రోడ్ల ధ్వంసం, పైప్ లైన్ల లీకేజీలపై అసహనం వ్యక్తం చేసిన ఆయన ప్రజలు అవస్థలు పడుతున్నా నిర్లక్ష్యం వీడరా అని అధికారులును ప్రశ్నించారు. సమస్య తీవ్రతను గుర్తించి స్పందించకపోవడం సరైందికాదు నీ, తక్షణమే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులు తొలగించి లీకేజీలను అరికట్టి నీటి సరఫరాను చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో మళ్లీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని హెచ్చరించారు. అంబేద్కర్ సెంటర్ లో తక్షణమే సిమెంట్ రోడ్ నిర్మించాలని ప్రధాన జాతీయ రహదారి అయినందున ట్రాఫిక్ సమస్య రాకుండా అని శాఖల సమన్వయంతో రోడ్ నిర్మించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి SK సాబీర్ పాషా మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, ఇంచార్జీ కమిషనర్ విజయానంద్ ఎలక్ట్రికల్ Ade అబ్దుల్ రెహమాన్, కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు నామ కీర్తి గొర్రె అన్నపూర్ణ, పైడిపల్లి జయలక్ష్మి, ఎస్ సుగుణ, మల్లెల స్వప్న కుమారి, దంతబోయిన నరేష్, నాయకులు వీ పద్మజ, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శెనగారపు శ్రీనివాసరావు, రెహమాన్, గిరి, గొర్రె నరేష్, నామ పండు, ఆలపాటి ప్రసాద్, అల్లి వెంకటేశ్వర్లు వివిధ శాఖల డి ఈ లు ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి జయంతి వేడుకలు

**ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఘన నివాళి**



**మరిపెడ, విశాల భారతి:** ప్రముఖ నాయకులు నూకల నరేష్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూకల నరేష్ రెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన చేసిన సేవలు, ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి, మాజీ సర్పంచ్ పాంగోత్ రాంలాల్, జిల్లా మైనారిటీ నాయకులు అఫ్జల్ తదితరులు పాల్గొని నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తానంచర్ల ఉన్నత పాఠశాలలో స్కూల్ ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం



**మరిపెడ,విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం స్కూల్ ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) గాదె అనితాదేవి ప్రారంభించారు.విద్యార్థులకు ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్, ఆధార్‌లోని ముద్రిత లోపాల సవరణ వంటి సేవలను పాఠశాల ఆవరణలోనే అందించాలనే ఉద్దేశంతో తానంచర్ల ఉన్నత పాఠశాలలో ఈ ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గాదె అనితాదేవి మాట్లాడుతూ, విద్యార్థులు ఆధార్ సేవల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని ప్రక్రియలను ఒకే చోట పూర్తి చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సకాలంలో పొందడంలో ఆధార్ అనుసంధానం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ కేంద్రం విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఆధార్ ఆపరేటర్ కప్పల బెస్లెన్ ఆధార్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆధార్ సేవలను సులభంగా అందించేందుకు ఈ కేంద్రం దోహదపడనుంది.

## ఆదర్శ పాఠశాల,కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ఆదర్శ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ శివ స్వరూపా రాణి**




**చౌటుప్పల్ విశాల భారతి:** మండలంలోని లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ,ఏసీఈ గ్రూపులలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా తెలిపారు.అర్హులైన స్థానిక విద్యార్థులు ఈనెల 22 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు.

## గౌరవప్రదమైన జీవితానికి.. మా ఇందిరమ్మ ఇల్లు నిదర్శనం

**మోగదాల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్**



చౌటుప్పల్ విశాల భారతి: పట్టణ పరిధిలోని 17వ వార్డులో చెన్నోజు మదనాచారి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లులను బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గౌరవప్రదమైన జీవితానికి ఇందిరమ్మ ఇల్లు నిదర్శనమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు, కో ఆప్షన్ నెంబర్ పస్తం గంగరాములు, కాసోజు గోవర్ధన చారి,మాదాని గోపాల్, పెద్దగోని రమేష్ గౌడ్, వీరమల సత్తయ్య, ఎస్కే యూసుఫ్, గణేష్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**బూర్గంపాడు / విశాలభారతి :** బూర్గంపాడు వాసవి ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్,సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాధారణంగా సామాన్య కుటుంబాల్లో శుభ,అశుభ కార్యక్రమాలు జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా వెనక పడుతుందని వ్యాఖ్యానించారు .దీనికి కారణం పేదరికం అని అన్నారు. పేదింటి బిడ్డల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం, నిరుపేదల అవసరాల నిమిత్తం ఆర్థికంగా ఆ కుటుంబాలు బలపడటానికి ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. నేడు కల్యాణలక్ష్మి, షాదీ ముబారఖ్ చెక్కులు 34, సీఎం సహాయనిధి చెక్కులు 25 అర్హులైన పేదలకు అందించనట్లు ఆయన తెలిపారు. 13 లక్షల రూపాయల చెక్కులను అర్హులైన వారికి అందించడంతో ప్రజా పాలనపై లబ్ధిదారులు ప్రశాంశాలు కురిపించారు. పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ యజమానులు, బిల్డర్లకు కఠిన హెచ్చరికలు



**రాజేంద్రనగర్, విశాల భారతి:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్ 45లో ఈరోజు C&D (కన్స్ట్రక్షన్ & డెమోలిషన్) వ్యర్థాల నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి డిప్యూటీ కమిషనర్ శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ల నిర్మాణదారులు, ట్రాక్టర్ యజమానులు మరియు రిపేర్ యజమానులకు ప్రత్యేకంగా సూచనలు జారీ చేశారు. రోడ్లపై లేదా అనధికారిక ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను వేస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు సంబంధిత వాహనాలపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, మున్సిపల్ అధికారులు కేటాయించిన ప్రదేశమైన గౌలిదొడ్డిలోనే వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీమతి ప్రసిద్ధ , ఎస్‌డబ్ల్యూఎండీ ఈ శివసాయి , ఎస్‌డబ్ల్యూఎం ఏఈ సంతోష్, మెయింటెనెన్స్ సిబ్బంది శివప్రసాద్, శ్రీనిస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో ప్రయాణం

- క్షణం క్షణం ఒక గండంగా కోన సాగుతున్న పరిస్థితి
- ఎదలోతుల్లో కన్నీటి ప్రయాంతంగా పలు సంఘటనలు
- ప్రాణాలు కోల్పోయిన బంధువులు న్యాయం కోసం కోర్టులు మెట్లు ఎక్కిన వైనం
- న్యాయం జరగక పడుతున్న హరిగోశ
- ఈ పాపం మూట కట్టుకుంటున్నది ఎవరు
- ఈ పరోక్ష మరణాలకు అంతమెన్నడు
- రోడ్డు ప్రయాణంలో అకాల మరణాలతో దిక్కుతోచని కుటుంబాలు
- లారీలను పెట్టి ఇసుక తోలకాలపై ఉన్నప్రేమ ప్రజల ప్రాణాలపై లేదు
- రోడ్లను పునరుద్ధరించి ప్రాణాలను కాపాడాలని ప్రజల ఆవేదన



**భద్రాచలం , విశాల భారతి;**

భద్రాచలం మొదలుకొని దుమ్ముగూడెం,చర్ల ,వెంకటాపురం వాజేడు ఈ దిశగా ఉన్న అనేక మండలాలు భద్రాచలం పట్టణానికి వచ్చి వారి వారి పనులను పూర్తి చేసుకొని ఇంటికి తిరుగు ప్రయాణం చేస్తుంటారు. ఇదే క్రమంలో విపరీతంగా ఇసుక లారీలు ఈ హైవే రోడ్ల ఉండ వెళ్ళటం వలన అకారణంగా ఆక్సిడెంట్ల రూపంలో ప్రాణాలు కోల్పోతున్న నిర్భాగ్యులు ఎందరో మరెందరు? దీనికి కారణం ఎవరు? దీనికి అంతం లేదా! ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దున్నపోతు మీద వర్షం కురిసిన మాదిరిగా ఉన్న పెద్దలను ఏమనాలి. ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదా! గోదారమ్మ గుండెల పైన పెద్దపెద్ద యంత్రాలను ఉపయోగించి జెసిపిల ద్వారా ఇసుకను తోడి లారీలకు ఎత్తి అధికారులతో అధిక స్పీడ్తో ఆ లారీలు మృత్యు శకటంలా దూసుకొస్తుంటే భయం గుప్పెట్లో వస్తున్న ప్రజలు ప్రాణాలను ఎవరు కాపాడాలి? ఎవరికోసం ఈ ప్రాంత ఇసుకను తోడుకు పోతున్నారు. ఎవరి అభివృద్ధి కోసం ఇంత పాపానికి ఒడిగడుతున్నారు. ఈ హైవే రోడ్ల కుండా వెళ్లిన అనేక వాహనదారులు బాటసారిలు ప్రాణాలు కోల్పోయారు తమ బిడ్డలను కోల్పోయిన కుటుంబాలు అరణ్య రోదన గుండె శ్లోకం తీరకముందే మరో సంఘటన చోటు చేసుకుంటుంది. న్యాయం కోసం రోడ్లెక్కిన ఉపయోగం లేని పరిస్థితి కనిపిస్తుంది. నిర్భాగ్యులు కోట్ల చుట్టూ తిరిగి చెప్పు నరికేలా వారి అర్ధనాదాలు వినిపిస్తున్న ఎవరు పట్టించుకోవాలి. ధన స్వాములు వారి పలుకుబడితో వారి దంతాలు కొనసాగిస్తున్నారు సామాన్య ప్రజలకు ఇంకా న్యాయం జరగక అన్యాయం విషయ కౌగిలిలో బంధీలవుతున్నారు. ఓట్లు వేసే ముందు సీట్లు వచ్చేముందు ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తాం సురక్షితమైన పరిపాలన అందిస్తామని ప్రగల్బాలు పలికిన నేతలు ఇవాళ నోరు మెదపకపోవడం బాధను కలిగిస్తుంది. ఈ ప్రాంత ప్రజల మానప్రాణాలను కాపాడకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయం చేయటం సరైనది కాదు. రోడ్డు విస్తరణ చేసి భద్రాచలం మొదలుకొని దుమ్ముగూడెం పర్ణశాల పర్యాటక ప్రాంతాలను అవమాన పరుస్తున్నారు. ప్రజల ప్రాణాలను గాలులో కలిపేస్తున్నారు ఇప్పటికైనా తీరు మార్చుకోవాలి రహదారులన్నీ మరమ్మత్తులు చేసి ప్రజల రవాణా సౌకర్యాన్ని పెంచే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి అప్పుడే ఈ ప్రాంత ప్రజల ప్రాణాలు గాల్లో కలవకుండా వారు వారి కుటుంబాలతో సురక్షితంగా జీవించే అవకాశం ఉంటుంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికుల కు కూడా ఒక పరోసాను ఇచ్చే ప్రాంతంగా చెప్పుకోబడుతుంది. రోడ్డు ప్రయాణంలో లారీల వలన అనేక మంది ప్రాణాలను కోల్పోయారు . వారు ఇప్పటికీ కోర్టుల చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్నారు. వారికి తక్షణమే న్యాయం అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవచూపి సమస్యలను పరిష్కరించి వారి అరణ్యరోధనను తీర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

## ఓటర్ సర్‌పై అవేర్నెస్



**ముషీరాబాద్,విశాల భారతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓటర్ సర్ అవేర్నెస్ పై సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ఆల్ పార్టీలతో అధికారులు సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని ఓటర్ సర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి రాజేందర్, రాజ సుందరం, జింకల మల్లేష్, వరికుప్పల శ్యామ్, అశ్విన్, సునీల్ ముదిరాజ్ సర్ పై వస్తున్న అనేక అనుమానాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. బూత్ స్థాయిలో ఓటర్లు ప్రజలు అనేక అనుమానాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని జింకల మల్లేష్ తెలిపారు. ఈ సర్ శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు 'జాయ్ ఆఫ్ స్కూల్' చేయూత

- హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగుల పంపిణీ
- సమాజం భాగస్వామ్యంతోనే విద్యాభివృద్ధి సాధ్యం : హెచ్‌ఎం ఇందిరా



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి. ఇందిరా, ఎంపీపీఎస్ హెచ్ఎం దయాల్‌రెడ్డి పేర్కొన్నారు. జోయాలుకాస్ వనస్థలిపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జాయ్ ఆఫ్ స్కూల్' కార్యక్రమంలో భాగంగా బుధవారం 100 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జోయాలుకాస్ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం జెడ్పీహెచ్ఎస్ రిటైర్డ్ జీహెచ్ఎం ఎల్. రవీందర్, జోయాలుకాస్ బ్రాంచ్ మేనేజర్ షరీఫ్, కోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

- లబ్ధిదారుడి సొంతింటి కలను సాకారం చేసిన ప్రభుత్వ గృహ పథకం



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** గ్రామంలోని లబ్ధిదారుడు అబ్బావత్ అండాలు సత్తయ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గ్రామ సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం రోజు ఘనంగా ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బత్ బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడవేరు శ్రీనివాసరావు, కళ్లెం శ్రీధర్ రెడ్డి, ఒంటెద్దు నరేందర్ మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సొంతింటి కల నెరవేరిన అబ్బావత్ అండాలు సత్తయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని లబ్ధిదారుడికి అభినందనలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగు

- పిఎన్‌ఆర్ మాల్ బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారుగా నమోదు
- తడి, పొడి వ్యర్థాల వేర్పాటుతో స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యం



**సైబరాబాద్ విశాల భారతి:** పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛ నగర నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా అల్విన్ కాలనీలోని పిఎన్ఆర్ ఎంపైర్ మాల్ బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారుగా నమోదైంది. ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 పరిధిలో ఉన్న ఈ వాణిజ్య సముదాయంలో బుధవారం సర్కిల్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. 2026 ఘన వ్యర్థ నిర్వహణ నిబంధనల ప్రకారం రోజుకు 100 కిలోలకు మించి వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు వాటిని తామే నిర్వహించుకోవాల్సి ఉంది. ఈ నిబంధనకు అనుగుణంగా మాల్ యాజమాన్యం ముందుకొచ్చి దరఖాస్తు చేసింది.అధికారులు మాల్ ఆవరణలో వ్యర్థాల సేకరణ వ్యవస్థ, నిల్వ గది, తడి, పొడి వ్యర్థాల కోసం ప్రత్యేక డస్ట్ బిన్లు, రవాణా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని ప్రమాణాలు పాటిస్తున్నట్లు తేలడంతో మాల్‌ను బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారుగా రిజిస్టర్ చేసి ధృవపత్రం అందించారు.ఈ నమోదుతో ఇకపై పిఎన్ఆర్ ఎంపైర్ మాల్ నుంచి వెలువడే వ్యర్థాలు మూలం వద్దనే వేరుచేయబడతాయి. తడి వ్యర్థాలను కంపోస్ట్ చేసి ఎరువుగా మారుస్తారు. పొడి వ్యర్థాలను రీసైక్లింగ్‌కు తరలిస్తారు. ప్రమాదకర వ్యర్థాలను ప్రత్యేకంగా గుర్తించి నిబంధనల ప్రకారం తరలింపు చేస్తారు.ఈ సందర్భంగా సర్కిల్ అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్య సాధనకు పెద్ద వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యర్థాలను రోడ్లపై పడేస్తే కఠిన చర్యలు, భారీ జరిమానాలు తప్పవని స్పష్టం చేశారు.పిఎన్ఆర్ ఎంపైర్ మాల్ బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారుల నమోదు ప్రక్రియలో అధికారులు, మాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం

- తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించాలని రవికుమార్ యాదవ్ సూచన



**సైబరాబాద్ విశాల భారతి :** కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్‌లో నూతనంగా నిర్మించిన ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో అందమైన భవనాన్ని నిర్మించారని అన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఫీజుల భారం పడకుండా తక్కువ ఫీజులతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడం అభినందనీయమన్నారు. స్కూల్ యాజమాన్యం పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, తక్కువ ఫీజులు వసూలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని నిర్వాహకులకు సూచించారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, ప్రైవేటు పాఠశాలలు లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ దినేష్ భరత్, రేఖ, విజయలక్ష్మి, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో వాసుదేవ్ కోఆపరేటివ్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ప్రారంభం

- చిన్న వ్యాపారులు, మహిళా సంఘాలకు రుణ సౌకర్యం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాంధీ



**కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ**

**సైబరాబాద్ విశాల భారతి :** వివేకానంద నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద, రామకృష్ణ వీధి చివర నూతనంగా నిర్మించిన వాసుదేవ్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం ముఖ్యఅతిథిగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బ్యాంక్ రోజురోజుకు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చిన్న వ్యాపారస్తులు, మహిళా సంఘాలకు రుణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, ప్రజలకు మేలు చేసేలా సొసైటీ పనిచేస్తుందని తెలిపారు. రుణాలు తీసుకుని వ్యాపారాలు పెంచుకుని తిరిగి బ్యాంకు చెల్లించాలని కోరారు.కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంజుల, కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణ, జి ప్రసాద్, నాని పాల్గొన్నారు. వాసుదేవ్ కోఆపరేటివ్ చైర్మన్ రామారావు, మయ్య, కే నాగరాజు, బి తిరుపతిరావు, డి వెంకటేశం, కే వెంకట పద్మావతి, యు రమాదేవి తదితరులు హాజరయ్యారు.

## మాదాపూర్‌లో నాక్ లో సిఎంసి కొత్త విభాగాల కార్యాలయాలు ప్రారంభం

**ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ సేవలు ఇక ఒకే కప్పు కింద**



**నూతన కార్యాలను ప్రారంభిస్తున్న సీఎంసీ కమిషనర్ శ్రీజన**

**సైబరాబాద్ విశాల భారతి:** ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన పౌర సేవలు అందించే లక్ష్యంతో సిఎంసి కమిషనర్ బుధవారం ఎన్ఎసి మాదాపూర్ భవనం రెండవ అంతస్తులో కొత్త కార్యాలయ గదులను ప్రారంభించారు. ఈ కొత్త సౌకర్యాలు సిఎంసి ఇంజినీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పరిపాలనా కార్యకలాపాలు సజావుగా సాగాలని, అనుమతులు, ఫిర్యాదుల పరిష్కారం త్వరగా జరగాలని ఈ నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటివరకు వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న ఈ రెండు విభాగాలు ఇకపై ఎన్ఎసి మాదాపూర్ భవనాన్ని కేంద్రంగా చేసుకుని పనిచేస్తాయి. దీంతో ప్రజలు అనుమతుల కోసం, సాంకేతిక అనుమతుల కోసం వేర్వేరు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుంది. భవన అనుమతులు, లేఔట్లు, నిర్మాణ సంబంధిత సేవలు అన్నీ ఒకే చోట అందుబాటులో ఉంటాయి. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్య చేపట్టామని అధికారులు తెలిపారు. ఒకే భవనంలో అన్ని విభాగాలు ఉండటంతో సమన్వయం మెరుగుపడి, ఫైళ్ల కదలిక వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఫలితంగా ప్రజల సమయం ఆదా అవుతుందని, సేవల్లో పారదర్శకత పెరుగుతుందని వివరించారు. సిఎంసి కమిషనర్ తో పాటు ఇంజినీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా పరిస్థితులపై ఎస్ఎఫ్ఐ సర్వే

- బయాలజీ, పీటీ ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల ఇబ్బందులు
- మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్

**మొయినాబాద్,విశాలభారతి:** మొయినాబాద్ మండల పరిధిలోని అండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ, పాఠశాలలో బయాలజీ, పీటీ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు అందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు.సర్వేలో గుర్తించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. విద్య హక్కు సాధన కోసం విద్యార్థుల సమస్యలపై తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు వికాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విద్యా విప్లవానికి సాక్షిగా..

**తెలంగాణ తొలి పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి**





**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో రాష్ట్రంలోనే తొలి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి స్వాగత కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు, ప్రజాప్రతినిధులకు ఆత్మీయ స్వాగతం పలికి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యా రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలలను అత్యాధునిక వసతులతో అభివృద్ధి చేయాలనే సంకల్పానికి ఈ తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ విద్యా రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మియాపూర్‌లో కోటి 88 లక్షలతో రోడ్ల శంకుస్థాపన



**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ**

**ప్రజయ్ షెల్టర్, జనప్రియ వెస్ట్ సిటీ, నాగార్జున ఎనక్లేవ్‌లో బీటీ, సీసీ రోడ్లు**

**సైబరాబాద్ - విశాల భారతి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మూడు కాలనీల్లో కోటి 88 లక్షల రూపాయలతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం శంకుస్థాపన చేశారు. తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజల సౌకర్యార్థం ప్రజయ్ షెల్టర్, జనప్రియ వెస్ట్ సిటీ, నాగార్జున ఎనక్లేవ్ కాలనీల్లో నూతన బీటీ, సీసీ రోడ్లు వేస్తున్నామని గాంధీ తెలిపారు. కాలనీ వాసులకు ఎంతోకాలంగా ఉన్న రవాణా సమస్యకు ఇది పరిష్కారం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

**శంకుస్థాపన చేసిన పనులు:**

1. ప్రజయ్ షెల్టర్ నుంచి మక్త మహబూబ్ పెద్దకుడి చెరువు కల్వర్టు వరకు 68 లక్షలతో సీసీ రోడ్డు
2. జనప్రియ వెస్ట్ సిటీలో 54 లక్షలతో సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ ఫ్లోరింగ్
3. బొల్లారం మెయిన్ రోడ్డు నుంచి నాగార్జున ఎనక్లేవ్ వరకు 66 లక్షలతో కనెక్టివిటీ బీటీ రోడ్డు

నాణ్యతతో, జాప్యం లేకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను గాంధీ ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, సంఘ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడిబాటతో విద్యాభివృద్ధికి బాటలు వేయాలి

**13వ వార్డు కౌన్సిలర్ గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి**

**మొయినాబాద్ జూన్ 17(విశాలభారతి)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచి, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడమే బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని 13వ వార్డు కౌన్సిలర్ గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గడ్డం లక్ష్మి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యాభ్యాసం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# రూ. 2.16 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**రాజేంద్రనగర్‌లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దూకుడు**



**రాజేంద్రనగర్, విశాలభారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ కాలనీల్లో మొత్తం రూ. 216.50 లక్షల (రూ. 2 కోట్ల 16 లక్షల) వ్యయంతో చేపట్టిన పలు మౌలిక వసతుల పనులను గౌరవ ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ ఈరోజు ఘనంగా ప్రారంభించారు. డివిజన్ 120 మరియు 122 పరిధిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు (సీసీ రోడ్స్ ), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జిడి ), స్టార్మ్ వాటర్ డ్రైన్లు (ఎస్ డబ్ల్యూ డి ), ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ పనులు పూర్తవడంతో స్థానిక కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపడి, ప్రజలకు సౌకర్యాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు. డివిజన్ 120లో రాజేంద్రనగర్ విలేజ్‌లో రూ. 22.80 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, భగవత్ గూడలో రూ. 45.60 లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్ మరియు సీసీ రోడ్డు పనులు చేపట్టారు. డివిజన్ 122లో శివసాయి ఫేజ్ 2, ప్రతాప్ నగర్, శ్రీనివాసం ఎన్క్లేవ్, సూర్యోదయ కాలనీ, కాలికా నగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేయగా, రాధా రియాలిటీ కాలనీలో రూ. 33 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని పనులు చేపడతామని తెలిపారు.

# సీనియర్ సిటిజన్ల సమావేశం



**సికింద్రాబాద్,విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సీనియర్ సిటిజన్ అధ్యక్షులుకి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. తాను 90 సంవత్సరాలు వయసులో ముదిరాజ్ సంఘంలో సేవలందిస్తూ మంచి పేరు సంపాదించిన లక్ష్మీనారాయణ ముదిరాజ్ కు బుధవారం ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ వయసులో ఎంతో శ్రమించి ముదిరాజ్ సీనియర్ సిటిజన్లకు ఉత్తమ సేవలందిస్తున్న లక్ష్మీనారాయణ ముదిరాజ్ 90 సంవత్సరాలు జన్మదిన శుభాకాంక్షలు పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జాతీయ ఎలిజిబిలిటీ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, రామోజీ నర్సింగరావు, మోర సుదర్శన్ ముదిరాజ్, ఈ శ్రీనివాస రాజ్, భరద్వాజ్, గంగాధర్ ముదిరాజ్,తోట సురేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, లక్ష్మి లు సన్మానించి అతని సేవలను అభినందించడం జరిగింది.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్



**పాల్వంచ విశాలభారతి:** పాల్వంచ దమ్మపేట సెంటర్‌లోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ షెడ్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం ఎందుకు అందించడం లేదని ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించిన కలెక్టర్, నిరంతరం పప్పు,అన్నం మాత్రమే వడ్డించడం సరికాదని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్న కలెక్టర్, హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ తాసిల్దార్ ధారా ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి పరిధిలో జూన్ 18న 6 గంటల విద్యుత్ కోత

**జయభేరి, యూనివర్సల్ ఫీడర్ల మరమ్మతులు**



**సైబరాబాద్ , విశాల భారతి :** గచ్చిబౌలి సెక్షన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ల నిర్వహణ పనుల కారణంగా జూన్ 18, బుధవారం 6 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.విద్యుత్ నిలిపివేత ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుంది. 11కెవి జయభేరి ఫీడర్, 11కెవి యూనివర్సల్ ఫీడర్‌లకు సంబంధించిన మరమ్మతులు చేపట్టనున్నారు.ఈ కోత కారణంగా ఏపిహెచ్బి కాలనీ, డిఎల్ఎఫ్ రోడ్డు, గచ్చిబౌలి గౌలిదొడ్డి, రెడిసన్ హోటల్, గచ్చిబౌలి కోతగూడ రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ పునరుద్ధరిస్తామని, ప్రజలు సహకరించాలని ఏడిఈ శివకృష్ణ ప్రసాద్ కోరారు.

**సంప్రదింపు నంబర్లు: ఏడిఈ గచ్చిబౌలి శివకృష్ణ ప్రసాద్:** 8712469628
**ఏఈ గచ్చిబౌలి:** 8712469631 , **ఫ్యూజ్ కాల్:** 8712469652

# ఘనంగా 'అమ్మమాటఅంగన్వాడీ బాట'

**చిన్నారులను అంగన్వాడీలకే పంపాలి.. చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీలే పునాది**



**మర్రిగూడ, విశాల భారతి:** మండల పరిధిలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'అమ్మమాటఅంగన్వాడీ బాట' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచులు పందుల లక్ష్మమ్మ, కమ్మిచిచ్చు వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు,చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని,పూర్వ ప్రాథమిక విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో 3 సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ తల్లులు ఉత్సాహంగా అంగన్వాడీ కేంద్రాలకే పంపించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అంగన్వాడీల్లో పిల్లలకు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ముమ్మడి యశోద,పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి,అనూష,అంగన్వాడీ టీచర్లు సాలమ్మ,నిర్మల,శ్రీదేవి,అబ్బమ్మ చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఆయుధం.. అక్రమాలకు అడ్డుకట్ట

- సింగరేణి భద్రతా వ్యవస్థలో ప్రత్యేక ముద్ర వేస్తున్న జూనియర్ ఇన్‌స్పెక్టర్ బి. విజయేందర్
- డ్యూటీయే ధ్యేయంగా విధుల నిర్వహణ
- అక్రమాల నియంత్రణలో కఠిన చర్యలు
- క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్న అధికారి
- సింగరేణిలో ప్రశంసలు అందుకుంటున్న విజయేందర్

**విశాల భారతి, మణుగూరు :**




సింగరేణి సంస్థలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేస్తూ సీనియర్ ఇన్‌స్పెక్టర్ బి. విజయేందర్ ముందుకు సాగుతున్నారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుండి క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ సంస్థలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. "డ్యూటీ ప్రధానం" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ సంస్థ ప్రయోజనాలను కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రతా వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. సంస్థ ఆస్తుల రక్షణతో పాటు ఉద్యోగుల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నారు. మణుగూరు ఏరియాలోని వివిధ గనులు, కార్యాలయాలు, పరిశ్రమలకు సంబంధించిన ప్రాంతాల్లో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. అక్రమ రవాణా, దొంగతనాలు, సంస్థ ఆస్తుల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. దీంతో గతంతో పోలిస్తే అక్రమ కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. బి.విజయేందర్, జూనియర్ ఇన్స్పెక్టర్ తీసుకున్న చర్యల వల్ల భద్రతా సిబ్బందిలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ప్రతి సిబ్బంది తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, పర్మినెంట్ సెక్యూరిటీ సిబ్బంది మధ్య సమన్వయం పెంచేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచిస్తున్నారు. సిబ్బంది సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. సంస్థలో భద్రతా ప్రమాణాలను పెంపొందించేందుకు ఆధునిక విధానాలను అమలు చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నారు. అనుమానాస్పద కదలికలపై వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అధికారిగా మాత్రమే కాకుండా మంచి నాయకుడిగా కూడా బి.విజయేందర్, మణుగూరు ఏరియా S&PC. జూనియర్ ఇన్స్పెక్టర్ గుర్తింపు పొందుతున్నారు. పై అధికారుల ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకత్వ లక్షణాలు ఆయనలో కనిపిస్తున్నాయని సహచరులు చెబుతున్నారు. సింగరేణి సంస్థ ప్రతిష్టను కాపాడటంలో భద్రతా విభాగం కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్న విజయేందర్, ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. సంస్థ ఆస్తులు ప్రజల ఆస్తులేనని భావిస్తూ వాటి పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. నిజాయితీ, పారదర్శకత, సేవాభావం ఆయన పనితీరులో స్పష్టంగా కనిపిస్తున్నాయని ఉద్యోగులు పేర్కొంటున్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చొరవ అందరినీ ఆకట్టుకుంటోంది. మణుగూరు ప్రాంతంలో భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో విజయేందర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మికులు అభిప్రాయపడుతున్నారు. క్రమశిక్షణతో కూడిన ఆయన నాయకత్వం వల్ల భద్రతా విభాగంలో సానుకూల మార్పులు చోటుచేసుకున్నాయని చెబుతున్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న బి. విజయేందర్ సేవలు భవిష్యత్తులో మరింత ఆదర్శప్రాయంగా నిలవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. నిఘా పటిష్టం చేస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్న ఆయన సేవలు సంస్థకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని అభినందిస్తున్నారు. డ్యూటీని దైవంగా భావించి, బాధ్యతను ధర్మంగా తీసుకొని పనిచేస్తున్న జూనియర్ ఇన్‌స్పెక్టర్ బి. విజయేందర్ నేడు సింగరేణి భద్రతా వ్యవస్థలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తున్నారు.

# ఫుట్‌పాత్తులు ఆక్రమణలు



- జోరుగా పుట్పోతుల వ్యాపారాలు
- స్థలముంటే చాలు కబ్జాకి గురవుతుంది
- వాహనాలు నిలిపేందుకు ఆటంకంగా మారిన రహదారులు
- వేలల్లో అగ్రిమెంట్లు చేసుకుంటున్న తీరు
- అబ్బురపరిచే కొన్ని నమ్మలేని నిజాలు
- ఫుట్ పాత్ లను ఆక్రమించి అగ్రిమెంట్ రూపంలో రాసుకుంటున్న వైనం

**భద్రాచలం, విశాల భారతి;**

భద్రాచలం పట్టణంలోని ప్రధాన రహదారుల అనుకొని ఉన్న ఫుట్ పాతులను కొంతమంది ఆక్రమించి వాటిని వ్యాపార సముదాయాలుగా మార్చుకుంటున్నారు. ఆక్రమించిన సదరు వ్యక్తులు బడ్డీలు ఏర్పాటు చేసుకొని కొంతమందికి అగ్రిమెంటు రూపంలో రాసుకుని వేలల్లో వేరే వాళ్లకు ఆ బడ్డీలను అద్దెలకు ఇచ్చి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనివలన పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులు ఫుట్పాత్ స్థలాలు ఆక్రమణకు గురై రోడ్లు డ్రైన్లు లేని పరిస్థితి నెలకొన్నది. వాహనాలు నిలిపేందుకు వచ్చే వాహనదారులు పార్కింగ్ ప్లేస్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలను నిలిపితే నిలిపిన వాహనదారులపై కొంతమంది ఫుట్ పాతులను ఆక్రమించిన వ్యక్తులు వారి పైన వాహనాలను నెలపొద్దని ఘర్షణకు దిగి వారిని గాయపరిచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ వ్యాపారం చాప కింద నీరు లాగా లక్షల్లో కొనసాగుతుంది. గుటు చప్పుడు కాకుండా స్థలాలను ఆక్రమించి బడ్డీలను ఏర్పాటు చేసుకొని అద్దెలకు ఇస్తూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. రాకపోకులకు తీరని అంతరాయం కనిపిస్తుంది. పెద్ద పెద్ద షాపుల యజమానులు కూడా వారి ఎదుట ఉన్న కొద్దిపాటి ఫుట్పాత్ స్థలాన్ని ఆక్రమించి కొంతమందికి వ్యాపార నిమిత్తం అద్దెలకు ఇస్తున్న నేపద్యం కూడా భద్రాచలంలో కనిపిస్తుంది. ఎక్కడ చూసినా వ్యాపార వర్గాల వారు వారి వారి వ్యాపార ప్రకటన బోర్డులను రోడ్లపైకి పెట్టి వాహనదారులకు ఆటంకం కలిగిస్తున్నారు. విశాలమైన రోడ్లను ఆక్రమించి షెడ్లను ఏర్పాటు చేసుకుంటూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా మలుచుకుంటున్నారు. భద్రాచలంలో ఫుట్ పాత్ ఆక్రమణ దారులను అధికారులు కట్టడి చేసి రోడ్లపై ఉన్న వ్యాపార సముదాయాలను తొలగించి. అగ్రిమెంట్ రూపంలో లక్షలు వసూలు చేస్తున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ వుడ్ పాతులను ఆక్రమణ చేసి వాహనాలు నిలిపిన వాహనదారుల పైన ఘర్షణకు దిగుతున్న వారిపై సమగ్ర సర్వే నిర్వహించి పట్టణం లో నెలకొన్న పార్కింగ్ అంతరాయాన్ని తొలగించి ప్రజల పార్కింగ్ సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, విశాల భారతి:** ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను క్షేత్రస్థాయిలోని బీఎల్ఓలు సమన్వయం చేసుకుంటూ ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. జూన్ 18న బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ ఇస్తారని వివరించారు. జూన్ 25 జూలై 24వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారన్నారు. 2002 ఓటర్ జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 24 30వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతారన్నారు. ఓటర్ల ముసాయిదా జాబితా జులై 31న ప్రచురించి దానిపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని అన్నారు. ఎవరైనా తప్పు సమాచారం ఇస్తే నేరుగా పేరు తొలగించకుండా ముసాయిదా జాబితా తర్వాత నోటీసు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వలస వెళ్లిన వారు, మరణించిన వారు,డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 31 ప్రకారం, ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అయిన 01102026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన వారు ఫామ్ 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. ప్రేమ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు చకిలం రాజేశ్వర్ రావు,అంజాద్ అలీ, బి ఆర్ ఎస్ నుండి కరుణాకర్ రెడ్డి, సవరాల సత్యనారాయణ, బి జె పి నుండి అభిద్, సిపిఐ(ఎం) నుండి గోపి,బిఎస్పి నుండి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు.. వానలు..!

**మొదటిపేజీ తరువాయి**





వాతావరణంలో చోటుచేసుకున్న ఈ వింత మార్పులు సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎండల తీవ్రత ఒకవైపు, అకాల వర్షాల భయం మరోవైపు ప్రజలను సతతం చేస్తున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భానుడి భగభగలతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతుంటే, సాయంత్రం వేళల్లో వీచే ఈదురుగాలులు చెట్లను వేళ్లతో సహా పెకిలించేలా భీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజా హెచ్చరికల మేరకు, రాష్ట్రంలో మరో 4 రోజుల పాటు ఇదే తరహా వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తాపం తగ్గకపోగా, అడపాదడపా వీచే వడగాలులు ఆరోగ్య పరిస్థితులపై ప్రభావం చూపుతున్నాయి. వాతావరణ శాఖ జారీ చేసిన వివరాల ప్రకారం, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఎండల తీవ్రతతో పాటు వడగాలుల వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరిగా మారింది. బుధవారం నాటి పరిస్థితులను పరిశీలిస్తే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో వడగాలుల ఉధృతి తీవ్రంగా ఉండే ఛాన్స్ ఉంది. మరోవైపు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఈ మార్పుల వల్ల వాతావరణంలో తేమ శాతం పెరిగి ఉక్కపోత తీవ్రంగా ఉంటుంది. ఉదయం వేడిగాలులు, సాయంత్రం వర్షపు చినుకులు పలకరించడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల విషయంలో అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గురువారం రోజున ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాలుల హెచ్చరికలు జారీ అయ్యాయి. అగ్నిపర్వతంలా మండుతున్న ఎండల మధ్య ఈ జిల్లా వాసులు తలదాచుకునేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇదే రోజున మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే ఆస్కారం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షాల వల్ల వేడి కొంత తగ్గినా, ఈదురుగాలులు ఆందోళన కలిగిస్తున్నాయి. శుక్రవారం కూడా వడగాలుల ప్రభావం కొనసాగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే ఛాన్స్ ఉందని అధికారులు పేర్కొన్నారు. మండుటెండల నేపథ్యంలో ఈ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. గడచిన కొన్ని రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణంలోని ఈ అస్థిరత వల్ల వ్యవసాయ రంగంపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. పంటల విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు కోరుతున్నారు. శుక్రవారం వానల వివరాల్లోకి వెళ్తే, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేయడం ద్వారా అధికారులు ముందస్తు హెచ్చరికలను పంపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సమయంలో చెట్ల కింద ఉండటం, కరెంటు స్తంభాల దగ్గర నిలబడటం వంటివి ప్రమాదకరమని అధికారులు హెచ్చరిస్తున్నారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్లో అలెర్ట్ అంటే ప్రమాదం పొంచి ఉందని అర్థం చేసుకోవాలి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గడచిన 24 గంటల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ప్రాంతాల్లో వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు మంచినీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచనలు అందుతున్నాయి. వాతావరణ శాఖ సూచించిన 16 జిల్లాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని విపత్తు నిర్వహణ విభాగం స్పష్టం చేసింది. ఎండల నుంచి రక్షణ పొందేందుకు పగటిపూట బయటకు వచ్చేటప్పుడు తలకు టోపీలు, గొడుగులు వాడటం వంటివి తప్పనిసరి. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు ఎండలో తిరగకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉంది. వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నా, జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యం కాపాడుకోగలము. భవిష్యత్తులో రాబోయే 4 రోజులు కీలకం కానున్నాయి. వాతావరణ కేంద్రం జారీ చేసిన ఎల్లో అలెర్ట్ హెచ్చరికలను ప్రజలు తీవ్రంగా పరిగణించాలి. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం కూడా పెరుగుతోంది. దీనివల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడే అవకాశం ఉంది. ఏదేమైనా వాతావరణంలో వస్తున్న మార్పులు సాధారణ స్థితికి రావడానికి ఇంకా సమయం పట్టేలా ఉంది. రుతుపవనాలు ప్రవేశించినా, ఎండల తీవ్రత తగ్గకపోవడానికి గల కారణాలను వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల ఏర్పడే విపరీత పరిస్థితులను తట్టుకోవడానికి ప్రభుత్వాలు కూడా సిద్ధంగా ఉండాలి. అత్యవసర సేవల కోసం కంట్రోల్ రూమ్‌లను సిద్ధం చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వడగాలుల భీభత్సంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. ఎక్కడైనా అకాల వర్షాల వల్ల ఆస్తి నష్టం జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. వడగాలుల వల్ల పశువులకు, పక్షులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



## కో-స్టార్ కోసం రంగంలోకి

# అలియా భట్

ఆల్ఫా టీజర్‌లో శార్వరికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదన్న ట్రోల్స్‌కు అలియా భట్ తనదైన స్టైల్‌లో అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. శార్వరితో కలిసి 'ఆల్ఫా' టీ షర్ట్స్ వేసుకున్న ఫోటోను షేర్ చేస్తూ.. 'శార్వరి ఎక్కడ?' అని క్యాప్షన్ పెట్టి విమర్శకులకు సెటైర్ వేశారు. ఈ పోస్ట్‌కు శార్వరి 'ప్రెజెంట్ మిస్' అంటూ ఫన్నీగా రిప్లై ఇవ్వడంతో నెట్టింట ఈ ఫోటో తెగ వైరల్ అవుతోంది. యశ్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ నుంచి వస్తున్న 'ఆల్ఫా' టీజర్ ఎంత బజ్ క్రియేట్ చేసిందో.. అందులో "శార్వరి ఎక్కడ?" అంటూ నెటిజన్ల నుంచి అంతే స్థాయిలో ట్రోల్స్ వచ్చాయి. ఈ విమర్శలపై సైలెంట్‌గా ఉంటే లాభం లేదనుకున్నారో ఏమో కానీ, అలియా భట్ అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. విమర్శకులు ఏ పాయింట్ పట్టుకుని అయితే ట్రోల్ చేశారో.. కరెక్ట్‌గా అదే పాయింట్‌తో వాళ్ల నోరు మూయించారు. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో అలియా ఒక క్యూట్ అండ్ సెటైరికల్ పోస్ట్ షేర్ చేశారు. ఇందులో అలియా, శార్వరి ఇద్దరూ 'ALPHA' అని రాసి ఉన్న వైట్ టీ-షర్ట్స్ వేసుకుని చాలా స్టైలిష్‌గా పోజులిచ్చారు. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఫోటోలో వీరిద్దరి బాండింగ్ ఎంతలా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, ఈ ఫోటోకు అలియా పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు హైలైట్‌గా మారింది. "శార్వరి ఎక్కడ?" అంటూ ట్రోలర్స్ అడిగిన ప్రశ్ననే తానూ రిపీట్ చేస్తూ వాళ్లకి గట్టి సెటైర్ వేశారు. అలియా వేసిన ఈ సెటైర్‌కు శార్వరి కూడా అంతే ఫన్నీగా రియాక్ట్ అయ్యారు. "ప్రెజెంట్ మిస్స్!!! " అంటూ స్కూల్ పిల్లాడిలా కామెంట్ బాక్స్‌లో అటెండెన్స్ వేయడం అందరినీ నవ్విస్తోంది. వీళ్ల ఎనర్జీ చూసి ఫిలింఫేర్, ఐఫా లాంటి ప్రముఖ సంస్థలు కూడా ఈ పోస్ట్‌పై "ఆల్ఫా ఎనర్జీ" అంటూ కామెంట్స్ కురిపిస్తున్నాయి. దీంతో సినిమాలో ఇద్దరి మధ్యా ఎలాంటి పోటీ లేదు, స్క్రీన్ స్పేస్ విషయంలో ఇద్దరికీ సమాన ప్రాధాన్యత ఉంటుందని అలియా పరోక్షంగా క్లారిటీ ఇచ్చేసారు. ఒక కో-స్టార్‌పై వస్తున్న ట్రోల్స్‌ను ఆపడానికి అలియా స్వయంగా ఇలా ఫన్నీగా రంగంలోకి దిగడం నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. మొత్తానికి ఒకే ఒక్క పోస్ట్‌తో అలియా భట్ 'ఆల్ఫా' చుట్టూ ఉన్న నెగెటివిటీకి చెక్ పెట్టి, ఫ్యాన్స్‌లో మంచి జోష్ నింపారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.